# బహుళ తరగతి పాఠశాల - నాయకత్వం

# Multigrade School - Leadership


**రచయిత**

రష్మి దివాన్

మోనా సిద్వాల్

**అనువాదం**

పి. శ్రీనాథ్

ప్రధానోపాధ్యాయులు

ZPHS బికనూర్

కామారెడ్డి జిల్లా

**ఎడిటింగ్**

డా. ఎస్. సురేష్ బాబు, కన్సల్టెంట్, స్కూల్ లీడర్షిప్ అకాడమీ,

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ,

హైదరాబాద్.



2023-24

స్కూల్ లీడర్షిప్ అకాడమీ

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.

నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్షిప్,

ఎస్.ఐ.ఇ.పి.ఎ. (NCSL-NIEPA),న్యూఢిల్లీ.

## విషయసూచిక


1. బహుళ తరగతి పాఠశాల అంటే...
2. బహుళ తరగతి ఉపాధ్యాయుడు
3. బహుళ తరగతి బోధన
4. బహుళ తరగతి గది
5. విద్యార్థులను సమూహాలుగా విభజించుట
6. సమయమును సమర్థవంతంగా వినియోగించుట
7. తరగతి గది – నిర్వహణ
8. సమర్థవంతమైన బోధనా ప్రక్రియలు నిర్వహించుట
9. విషయం యొక్క స్వభావాన్ని అనుసరించి బోధనా కృత్యాలు నిర్వహించుట
10. వివిధ తరగతుల మధ్య అభ్యసన ప్రక్రియల అనుసంధానం
11. అభ్యసన కృత్యాలకు అనువైన కాలనిర్ణయ పట్టిక
12. బోధనాభ్యసన సామాగ్రి – స్థానిక వనరుల వినియోగం
13. బోధనావ్యూహాలు – అనుసంధానం
14. మూల్యాంకనం


## ఆలోచించండి – చర్చించండి.

1. బహుళ తరగతి బోధనలో ఉపాధాయయుని పాత్ర ఎలా ఉండాలి? ప్రస్తుతం ఎలా వుంది?
2. ప్రస్తుతం మా పాఠశాలలో బహుళ తరగతి గది నిర్వహణ ఎలా వుంది, సమర్థవంతంగా బోధనాభ్యసన కృత్యాలు నిర్వహించుటకు చేయవలసిన మార్పులు ఏమిటి?
3. వివిధ తరగతులకు ఒకే సమయంలో బోధనాభ్యసన కృత్యాలు నిర్వహించుటలో గల ఇబ్బందులను ఎలా అధిగమిస్తారు?
4. వివిధ తరగతులకు ఏకకాలంలో బోధనావ్యూహాలు ఎలా అమలుపరుస్తారు. వివిధ తరగతుల మధ్య బోధనా వ్యూహాలు ఎలా అనుసంధానం చేయగలుగుతారు.

5 తరగతులు, 11 మంది విద్యార్థులతో కూడిన ఒక పాఠశాలకు మీరు నాయకులు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆ విద్యార్థులులందరూ పాఠశాలకు సక్రమంగా హాజరవుతున్నప్పటికీ, వారు చదువు మీద శ్రద్ధ కన్నా, పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనంపై ఆసక్తితో బడికి వస్తారన్న వాస్తవం మీకు తెలుసు. ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే పాఠశాలకు హాజరయ్యే రోజులు కూడా మీ పాఠశాలలో ఉన్నాయి.

విద్యార్థులకు చదువుపై శ్రద్ధ తగ్గకుండా ఉండడానికి వినూత్న బోధన కృత్యాలతో నిరంతరం ప్రేరణను కలిగిస్తూ మీ ప్రయత్నం మీరు చేస్తూ శ్రమిస్తున్నారు. మీ బోధనా పద్ధతులలో అప్పుడప్పుడూ విద్యార్థులందరూ ముక్తకంఠంతో కలిసి పాడడం, బట్టీపట్టడం, బోధించిన పాఠ్యాంశాలలోని కృత్యాలను పదేపదే నిర్వహించడం లాంటివి కూడా మిళితం అయి ఉన్నాయి. వీటన్నింటిని నిర్వహించడంలోగల సమస్యలను అధిగమించడానికి మీరు చాలా కృషి చేస్తూ మీ పనిలో నిమగ్నమయి ఉన్నారు. వీటన్నింటిని నిర్వహించడానికి, కృత్యాలను చేస్తూ సమన్వయపరచుండంలో ఒక్కొక్కసారి Home work దిద్దడానికి గాని, పూర్తిచేసిన పాఠ్యాంశాలని పునఃసమీక్ష చేయడానికిగాని సమయం సరిపోకపోవడం గమనించారు. ముఖ్యంగా పిల్లల వద్ద పాఠ్యపుస్తకాలే తప్ప Note Books లేకపోవడం కూడా మీ పాఠశాలలో సర్వసాధారణం. ఈ పరిస్థితులలో ఇలాంటి విద్యార్థులతో కూడిన బహుళ తరగతిని సమర్థవంతంగా నిర్వహించడం, విద్యార్థులు నేర్చుకోవడం కొరకు ఉద్దేశించిన కృత్యాలను నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించుకోవడం కోసం ఒక ప్రత్యేక శిక్షణ అవసరం అనే విషయం ఇప్పటికే మీరు గ్రహించే ఉంటారు.

మీరు మరొక పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. అక్కడ అప్పటికే ఒక ఉపాధ్యాయుడు 100 మంది విద్యార్థులు ఉన్నారు. మీరు రెండవ ఉపాధ్యాయులు గతంలాగే ఒక్కరే సమస్యల పట్ల పోరాడే పరిస్థితి తప్పిందని ఒక్కింత విరామం దొరికిందని అనుకునేరు. కాని కొద్దిపాటి భాగస్వామ్యం కలిగి వున్నప్పటికీ మీ పని రెట్టింపు అయ్యిందని మీరు త్వరలోనే గ్రహించారు. మీతోపాటు ఉన్న మరొక ఉపాధ్యాయులు / ఉపాధ్యాయురాలు తరచూ వివిధ భౌతిక వనరుల నిర్వహణ నిమిత్తం పాఠశాలకు భౌతికంగా బయటనే గడపడం వలన మొత్తం 5 తరగతులూ నిర్వహించడం మీవంతే అయ్యింది. మీ సమయమంతా 1-3 తరగతులు, 4, 5 తరగతులు కలిపి బోధించడానికి సరిపోయింది. మీరు సరైన మార్గదర్శనం కొరకు ఎదురుచూస్తూ ఉంటారు కదూ!.

## 1. బహుళ తరగతి పాఠశాల అంటే ...

బహుళ తరగతి పాఠశాల వ్యవస్థ అనునది, పాఠశాల, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల అవసరాలను తీర్చడం కోసం వివిధ పద్ధతుల ద్వారా నిర్వహించబడే ఒక విద్యావ్యవస్థలో ఒక అంతర్గత భాగం. సర్వసాధారణంగా ఒక పాఠశాలలో తరగతుల సంఖ్య కన్నా తక్కువ సంఖ్య ఉపాధ్యాయులు నియమించబడడం వలన బహుళ తరగతి పాఠశాలగా మారుతుంది. అలాంటి పాఠశాలలు ఒకటి కన్నా ఎక్కువ. తరగతులు, ఒక్కరు, ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులతో కూడి ఉంటాయి. సాధారణంగా ప్రాథమిక పాఠశాలలు 1, 2 మరియు 3 తరగతి మరియు 4, 5 తరగతులు కలిపి నిర్వహించడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితులలో టీచర్ ఒకేసారి బహుళ తరగతులను ఒకే తరగతి గదిలో నిర్వహించడం జరుగుతుంది. ఏకోపాధ్యాయ విధానం భారతదేశంలోని బహుళ తరగతి పాఠశాల వ్యవస్థలో సర్వసాధారణం. ఇక్కడ ఒక తరగతిలోని పిల్లలు వయసు రీత్యా ఒకేరకంగా సామర్థ్యాల రీత్యా వైవిధ్యంగానూ

ఉంటారు. అనగా చాలా సందర్భాలలో ఒక ఉపాధ్యాయుడు ఒకే వయసు గల వేర్వేరు సామర్థ్యాలు గల పిల్లల సమూహానికి బోధిస్తుంటాడు. కాని బహుళ తరగతి అనునది 'మోనోగ్రేడ్' లేదా ఒకే వయసు, ఒకే తరగతి భావనకు విభిన్నమైనది. ఎందుకనగా బహుళ తరగతి పరిస్థితులలో ఒక ఉపాధ్యాయుడు వేర్వేరు వయసులు గల వేర్వేరు తరగతులను ఒకే తరగతి గదిలో నిర్వహిస్తూ ఉంటాడు.

ప్రపంచంలోని చాలా దేశాలలో ఒకే తరగతి గదిలో ఒకటికన్నా ఎక్కువ తరగతుల బోధన సాధారణం. కాని తరగతిలోని పిల్లల సంఖ్యతో పోలిస్తే, మన దేశం కన్నా ఇతర దేశాలలో విద్యార్థుల సంఖ్య పరిమితంగా ఉంటుంది. మనదేశంలో పరిస్థితి విభిన్నం మరియు సవాలుతో కూడి ఉన్నది. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు ఒకే గదిలో బహుళ తరగతికి చెందిన 100 మంది విద్యార్థులకు బోధించడం ఎంతో సవాలుతో కూడుకున్నది. మరొకవైపు, ఒకే తరగతి గదిలో 25 కన్నా తక్కువ. ఒక్కొక్కసారి 10 మంది విద్యార్థులకు కూడా బోధన జరపడం ఒక సవాలు. అదే సమయంలో వేర్వేరు మాతృ భాషలు కలిగిన మొదటి తరం విద్యార్థులు, వలస కుటుంబ పిల్లలు, వేర్వేరు సంస్కృతి, సంప్రదాయాలు, వేర్వేరు భావాలు, జీవన ప్రమాణాలు గల వివిధ తరగతుల విద్యార్థులను ఒక తరగతిలో కూర్చుండబెట్టి బోధించడం, అదీ ఒక్కరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నిర్వహించడం అనేది అతి పెద్ద సవాలు. సమయాన్ని విభజించుకోవడం, వైవిధ్యమైన కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పిల్లలు వారి సామర్థ్యాలు, వేర్వేరు వయసుల వారి అభ్యసనను పర్యవేక్షించడం అతి పెద్ద సవాలు.

## 2. బహుళ తరగతి ఉపాధ్యాయుడిగా ....

బహుళ తరగతి పాఠశాల నిర్వహణ బాధ్యతను మీకు అప్పగించినపుడు, ఏం చేయాలో మొదట మీకు అర్థం కాదు. మెలిమెల్లిగా వివధ వయస్సుల, వేర్వేరు అవసరాలు మరియు సామర్థ్యాలుగల పిల్లలతో గూడిన బహుళ తరగతి బోధన కొరకు మీరు పూర్తిస్థాయిలో సన్నద్ధమవలేదని అవగతమవుతుంది.

వివిధ బోధన కృత్యాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించడంలో ప్రతిరోజు మీరు సతమతమవుతున్నారని, పరిస్థితులను సమన్వయపరచుకోవడం, విద్యార్థుల వైయక్తిక విభేదాలను దృష్టిలో ఉంచుకొని బోధన నిర్వహించడం, అందుబాటులోగల స్థలాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం, ప్రతి సందర్భంలోనూ అనేక విధులను ఒకేసారి నిర్వహించడంలో మొత్తంగా మీరు ప్రతిరోజు ఒక Tread mill పై సవారీ చేస్తున్నట్లుగా అర్థమవుతుంది.

పైగా శిక్షణా కార్యక్రమాలలో మీకు ఇవ్వబడిన నూతన బాధ్యతల స్వీకరించక తప్పని పరిస్థితులు, మిమ్మల్ని ప్రతిరోజు పాఠశాల భౌతిక వనరుల నిర్వహణకే పరిమితం చేస్తున్నాయి అన్న భావన కలుగుతుంది. మొత్తానికి, వివిధ తరగతుల, వివిధ వయసుల, వివిధ సామర్థాలతో కూడిన బహుళ తరగతి బోధనా పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించుటకై ప్రత్యేక వృత్యంతర శిక్షణ ఇంత వరకూ లేదని స్పష్టమవుతుంది.

మనం ఇప్పుడు ప్రయాణిస్తున్న ఒక రోజు ప్రయాణాన్ని త్వరగా ఒక చూపు వేద్దాం.

## ప్రతిరోజు బహుళ తరగతి ఉపాధ్యాయుడి జీవితం

ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయురాలు తన పాఠశాలకు గతుకుల రోడ్డుపై ఆపసోపాలు పడుతూ నడుస్తూ వస్తారు. వారు 5 తరగతులు మరియు 41 మంది విద్యార్థులను ఒంటి చేత్తో నిర్వహిస్తున్నారు. అందులో 20 మంది బాలురు, 21 మంది బాలికలు. 1 నుండి 5 తరగతున్నింటినీ కలిపి కూర్చోబెట్టి బోధన నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాల భవనంలో రెండు గదులు ఒక వరండా ఉన్నాయి. అందులో ఒక రూము స్టోర్ రూమ్ గాను MDM బియ్యం నిలువచేయుటకు వాడుతున్నారు. గదులకు విద్యుత్తు లేక పూర్తిస్థాయిలో వెలుతురు రావడంలేదు. రెండు గదులకు, వరండాకు బ్లాక్ బోర్డ్ ఉంది. బోధన అభ్యసన ప్రక్రియలకు సంబంధించి ఎలాంటి మాసవారీ, వార్షిక ప్రణాళిక గాని లేవు. పరీక్షల పేరుతో నిర్వహించే Assessment 15 రోజులకు ఒకసారి నిర్వహించబడ్డాయి కానీ వాటి రికార్డులు లేవు. టీచరు సెలవు పై వెళ్ళిన సందర్భాలలో ఇతర ఉపాధ్యాయులు లేదా CRP పాఠశాల నిర్వహిస్తున్నారు కాని ఆయా రోజుల్లో వారు MDM కు మాత్రమే పరిమితమవుతున్నారు. ఒక్కరోజు కేవలం 9-10 మంది మత్రమే విద్యార్థులు పాఠశాలకు హాజరవుతుంటారు. మరియు టీచర్ తన సమయాన్ని ఎలా వెచ్చించాలో అర్థం కాక చాలా సార్లు SMC మెంబరుల, ఛైర్మన్, తల్లిదండ్రులను కలవడానికి బయటకు వెళుతూ సమయం గడుపుతుంటారు. News Paper చదవుతూ గాని ఫోన్ లో సంభాషిస్తూ గాని కనబడతాడు. ఈ సమయాలలో విద్యార్థులు కూడా పాఠశాల చుట్టూ తిరుగుతూ, ఆడుతూ కనిపిస్తారు.

ఉపాధ్యాయునికి ఆసక్తి కూడా తగ్గిపోయి, చదువే సంస్కృతి లేని మొదటి తరం అభ్యాసకులుగా ఉన్న పిల్లలు కలిగిన బహుళ తరగతి పాఠశాలగా ఉన్న ఈ పరిస్థితులలో బోధన అభ్యసన ప్రక్రియ ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో కూడా ఆలోచించలేని స్థితి కనిపిస్తుంది. ఈ పాఠశాలకు రావడానికి ముందు వారికి బహుళ తరగతి బోధన లోని మెళకువలు నేర్పి ఎలాంటి శిక్షణ ఇవ్వబడలేదు. ఉపాధ్యాయుని బోధన నైపుణ్యం మెరుగుపరచుకోవడం బృంద కృత్యాలు ఎలా నిర్వహించాలి, సామర్థ్యాలను ఎలా సాంధించాలి, విదార్థుల వైవిధ్య అభ్యసన అవసరాలను ఎలా తీర్చాలి అన్న అంశాలపట్ల ఉపాధ్యాయునికి ఎలాంటి నైపుణ్యం గాని ఆసక్తిగాని లేకుండ పోయింది. పాఠ్యపుస్తకాలు పిల్లలందరి దగ్గరా ఉన్నప్పటికీ, నోట్ పుస్తకాలు

ఎవరివద్ద లేవు. బృందంగా పాడడం, అభ్యాసాలు exercise లు drilling చేయించడం తర్వాత బట్టీ పట్టించడం ప్రతిరోజు సాధారణంగా జరిగే తంతు. అన్ని గదులలోనూ black board లు ఉన్నప్పటికీ వాటిని వాడడం చాలా అరుదు. ఈ తంతు ప్రతిరోజూ ఇలాగే జరుగుతూ ఉంటుంది. కేవలం date మారడం తప్ప.

మీరు, కేవలం మీరు మాత్రమే 2-5 తరగతులను వేర్వేరు తరగతిగదిలో నిర్వహించాలా, లేదా అనేది నిర్ణయించగలరు. ఇది పాఠశాలలోని అందుబాటులోగల స్థలం, ఆ స్థలాన్ని వివిధ కృత్యాలకు ఎలా వినియోగించాలనే ప్రణాళికపై ఆధారపడి వుంటుంది. బహుళ తరగతి బోధనలు వ్యక్తిగత కృత్యాలు, జట్టు కృత్యాలు నిర్వహణ ప్రణాళిక మరియు ఆచరణపై ఆధారపడి వుంటుందని అర్థం చేసుకోవాలి. ఇప్పటికీ, ఒక బహుళ తరగతి ఉపాధ్యాయుడిగా మీ భాధ్యత అన్ని తరగతుల బృందాలకు స్థలాన్ని, వివిధ జట్టు కృత్యాలు నిర్వహించుటకు ప్రణాళిక రచించుకోవడంలో మరింత పెరిగిందని అర్థం అయివుంటుంది. విద్యార్థులు వారికి కేటాయించబడిన జట్టు కృత్యాలు నర్వహించడంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా, వారు పూర్తి స్థాయిలో వారి అభ్యసన కృత్యంలో నిమగ్నమయ్యేలా స్థలాన్ని ఏర్పరచాలనే విషయం మీకు స్పష్టమయ్యే ఉంటుంది.

వివిధ తరగతులకు చెందిన పిల్లలు ఒకే గదిలో కూర్చున్నపుడు ఒక్క సమయంలో వివిధ తరగతుల పిల్లల మధ్య కృత్యాలు ఒకరి కొకర్ని ఆటంకపరుస్తూ ఉండవచ్చు. బహుళ తరగతి బోధన అన్ని సందర్భాలలో సవాలు కాజాలదు. కొన్నిసార్లు ఇది విద్యార్థులు వైవిధ్యభరితమైన అభ్యసన ప్రక్రియలలో ఒకరికొకరు సహకరించుకుంటూ నేర్చుకునే అవకాశం కూడా కల్పిస్తుంది. ఇది వారి జ్ఞానాత్మక, సామాజిక ఎదుగుదలకు కూడా తోడ్పడుతుంది. విద్యార్థులు వారి వారి అభ్యసనం మెరుగుపరచకుంటూ విలువలు, సామాజిక సహకారం, ఒకరికి ఒకరు తోడ్పడడం. ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం, ఆశావాహ దృక్పథం, పరస్పరం పంచుకోవడం మొదలగు అవకాశాలు కూడా కల్పిస్తుంది. అంతే కాకుండా విద్యార్థుల మధ్య పరస్పర అభ్యసనం, బహుళ తరగతుల అన్ని రకాల విద్యార్థుల అభ్యసనంపై కూడా మంచి ప్రభావం చూపుతుంది. వేర్వేరు సామాజిక నేపథ్యం కలిగిన పిల్లల మధ్య వేగంగా పరస్పర అభ్యసనం జరిగే అవకాశం వుంటుంది.

కాబట్టి, ఈ పరిస్థితుల మధ్య మనకున్న ఒకే ఒక అవకాశం తెలివిగా పనిచేయడం ("WORKING SMART") విద్యార్థులను కృత్యాలలో నిమగ్నం చేయడం ద్వారా మాత్రమే మనం అభ్యసనం ఫలప్రదం చేయగలము. అలా చేస్తున్నప్పుడు ప్రతి తరగతిలో మారుతున్న సబ్జెక్టు లేదా మారుతున్న పాఠంలో క్రింది తరగతుల పిల్లలకు తగినంత సమయం ఇవ్వాలి. ఇది మిమ్మల్ని బహుళ తరగతిని నిర్వహించాల్సిన మర్గాలు, అనుసరించాల్సిన పద్ధతులు, బోధనా కృత్యాలను నిర్వహించడం. అదే సమయంలో ఇలాంటి పరిస్థితులలో సాధ్యమయ్యే వ్యూహాలపై పనిచేయడానికి మీకు పరిజ్ఞానాన్ని ఇస్తుంది.

## 3. బహుళ తరగతి బోధనను నిర్వహించడం

తరగతిని వ్యవస్థీకరించుట (organization), తరగతి నిర్వహణ (management), తరగతి వారీగా బోధనాభ్యసన కృత్యాల నిర్వహణల సమన్వయమే బహుళ తరగతి బోధన.

అందుబాటులోగల వనరులను, స్థలాన్ని వినియోగించుకోగల, తరగతి సంస్థాగతం చేయగల మరియు తరగతిని నిర్వహించగల ఉపాధ్యాయునిపై మాత్రమే బహుళ తరగతి బోధన యొక్క ఫలితం ఆధారపడి వుంటుంది.

బహుళ తరగతి నిర్వహణ ఉపాధ్యాయుడు, తరగతిగది మరియు విద్యార్థులు అను మూడు రకాల కారకాల మధ్య ఆధాపరపడుతుంది.

**Plan**

- తరగతి గది యొక్క పరిమాణమును అనుసరించి తరగతి గదిని చిన్న చిన్న కృత్యాల Corners గా విభజించుకోవడం.
- బోధనాభ్యసన పరికరాలను అమర్చుకోవడం
- విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కూర్చునే స్థలాన్ని నిర్ధేశించుకోవడం.
- విద్యార్థులు కృత్యాలలో నిమగ్నమయ్యేలా కృత్యాలను రూపొందించుకోవడం
- విద్యార్థులు క్రమశిక్షణతో అభ్యసనంలో పాల్గొనేలా మార్గదర్శకాలు రూపొందించుకోవడం.
- బహుళ తరగతి బోధన నిర్వహించుటకు మార్గదర్శకాలు రూపొందించుకోవడం
- తరగతి గదిని అభ్యసనానికి అనుకూలంగా మలుచుకోవడం
- ఒకే సమయంలో వివిధ పాఠ్యాంశాలు బోధించేలా ప్రణాళిక రూపొందించుకోవడం

బహుళ తరగతి బోధనకై కృత్యాల నిర్వహణ కొరకు ప్రణాళిక మూడు స్థాయిలలో ఏర్పరచబడుతుంది.

పూర్వ సన్నాహక స్థాయి (Pre-Preparatory stage), సన్నాహక స్థాయి (Preparatory stage), and అమలుపరిచే స్థాయి (implementation stages)

**పూర్వ సన్నాహక స్థాయి (Pre-Preparatory stage):**

ఈ స్థాయిలో బహుళ తరగతి ఉపాధ్యాయుడిగా పూర్తిస్థాయి సన్నద్ధత కొరకు అవగాహన కలిగేలా కొన్ని వారాలపాటు బహుళ తరగతి వాతావరణం పట్ల అవగాహన పొందుతూ, తరగతిగది నిర్వహణ (organization) పై అవగాహన పొందుతారు. ఈ స్థాయిలో క్రింది అంశాలు నిర్వహిస్తారు.

- వివిధ నేపథ్యాలుగల పిల్లల అవసరాలను గుర్తించడం
- ప్రాథమిక స్థాయి విద్య పూర్తి అయ్యేసరికి పిల్లల క్రమం తప్పకుండా బడికి హాజరయ్యేలా పాఠశాల వాతావరణం రూపొందించకోవడం

- సహచర అభ్యసన, బృంద కృత్యాలు, జట్టు కృత్యాలు వ్యక్తిగత కృత్యాలతో కూడిన వ్యక్తిగత బోధనలు కొనసాగించడం.
- ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య పరస్పర చర్చలను తద్వారా విద్యార్థి తరగతి గదిలోనే జీవితానుభవాల ద్వారా అభ్యసనలో మెరుగుపరచుకోవడం, ఏ ఒక్క విద్యార్థి కూడా అభ్యసనం నుండి దూరం రాకుండా (మినహాయింపు లేకుండా) అందరినీ ప్రోత్సహించడం
- ఒక క్రమశిక్షణాయుత తరగతి గది, అనగా శాంతియుత అభ్యసన వాతావరణం (అన్ని తరగతులు ఒకే గదిలో కూర్చున్నప్పటికీ) ఏర్పరిచేలా నిర్మాణాత్మక బోధన (చదవడం, రాయడం, భాషా నైపుణ్యాలు, గణితం, సైన్స్ మొదలైనవి) నిర్మాణాత్మక బోధన కాని (కథలు చెప్పడం, విద్యాసంబంధమైన ఆటలు, సరళ భావనల నుండి సంక్లిష్ట భావనలు, క్రీడాపద్ధతులు) పద్ధతులను ఉపయోగించడం.

## సన్నాహక స్థాయి (Preparatory stage):

ఈ స్థాయిలో క్రింది అంశాలు పరగణనలోకి తీసుకుని ప్రణాళిక తయారుచేసుకోవలసి ఉంటుంది.

- తరగతిగదిలో గల స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళిక రచించుకోవడం ద్వారా అన్ని తరగతుల పిల్లలకు కృత్యాల నిర్వహణ సాధ్యమయ్యేలా మార్గదర్శనం చేసుకోవడం.
- రెగ్యులర్ తరగతి కృత్యాలతోపాటు అన్ని రకాల అదనపు కృత్యాల నిర్వహణకు Activity Corners ఏర్పరచుకోవడం
- అనేక జట్టు కృత్యాలు నిర్వహించవలసి వచ్చినపుడు వివిధ జట్ల చర్చలు జరుపుకోవడానికి మరియు వ్యక్తిగత నిర్దిశిత అభ్యసనను కొనసాగించడానికి తగిన Activity areas ఏర్పరచుకోవడం. చివరిగా ఒక్క విషయం గమనించవలసి వుంటుంది. ఏమిటంటే బహుళ తరగతిని నిర్వహించడానికి ఏ ఒక్క విధానం పూర్తిస్థాయిలో సరైనదిగా భావింపలేము. సమయానికి, అవసరానికి అనుగుణంగా విధానంను మార్చుకోవలసి వుంటుంది.

దీనికై, విద్యార్థుల సంఖ్య, తరగతుల సంఖ్య, గది పరిమాణంలను దృష్టినందుంచుకుని మరియు క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి వుంటుంది.

- వ్యక్తిగత అభ్యసనం మరియు కృత్యాధార అభ్యసనంకై స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించుట.
- కృత్యము యొక్క రకము మరియు వివిధ తరగతుల నుండి పాల్గొనవలసిన విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొనుటకు
- వివధ కృత్యాల Corners ను ఏర్పరచుట, వాటి నిర్వహణకు అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచుట.

- అందుబాటులో ఉన్న బల్లలు, సామాగ్రిని కృత్యాలను నిర్వహించుటకు అనువుగా ఉండేటట్లు అమర్చుకోవటం.
- ఉపాధ్యాయుడు, విద్యార్థులందరికీ అందుబాటులో ఉండేలా స్థలం కేటాయించుట.
- అవసరమైనపుడు అందరు విద్యార్థులపై శ్రద్ధ వహించగలిగేలా స్థలం కేటాయించుట.
- Reading Corners ఏర్పరచి, అందరు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా జాగ్రత్త వహించుట
- శబ్దాలను ఇచ్చే కృత్యాలన్నీ గోడకు ఒకవైపు నిర్వహించడం ద్వారా మరొకవైపు వ్యక్తిగత కృత్యాలు, బోధనకు అనుకూల వాతావరణం ఏర్పరచడం.

## అవరోధ రహిత తరగతి గది Layout

తరగతిగది పరిమాణం, వనరుల అందుబాటు, విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, సామూహిక, వ్యక్తిగత అభ్యసనంకై ప్రణాళిక


- విద్యార్థులను కృత్యాల నిర్వహణకై చిన్న చిన్న సమూహాలుగా విభజించుట, ఒక గ్రూపు మరొక గ్రూపు అభ్యసనమును గాని, వ్యక్తిగత అభ్యసనమును గాని ఆటంకపరచకుండా జాగ్రత్తపడుట.
- వివిధ సమూహములు అందుబాటులోగల వనరులను బట్టి, బెంచీలుగాని మ్యాట్స్ గాని వేర్వేరుగా వివిధ మూలల్లో (Corners) కూర్చుండబెట్టుట.
- విద్యార్థులు వ్యక్తిగత కృత్యాల నిర్వహణకు వీలుగా డెస్క్ ల ఏర్పాటు చేయుట.
- వీలయినచో విద్యార్థులు జతలుగా పనిచేయుటకు వీలుగా అలాగే ఒక సమయంలో జట్టు కృత్యాల నిర్వహణకై జట్లను ఏర్పరుచుట అదే సమయంలో తరగతిలోని అందుబాటులో ఉన్న స్థలంలో 3 లేదా 4 గురు విద్యార్థులచే సమూహములతో వివిధ కృత్యాలు నిర్వహించుట.
- తరగతుల వారీగా వివధ కృత్యాల నిర్వహణకై working units ఏర్పరచుట

  ఉదాహరణ:

  - Activity Area
  - Reading Corner
  - Block Board(s)
  - Cup Boards
  - Place for Teacher (ఇది స్థిరముగా ఉండనవసరం లేదు)

పరిమిత స్థలంలో కృత్యాలను బట్టి తరగతి గది అమరిక కూడా మారుతుంది. బహుళ తరగతి బోధన ఒకే తరగతిగదిలో నిర్వహించుట కొరకు క్రింద ఈయబడిన కొన్ని నమూనాలు మీకు ఉపయోగపడవచ్చు.

**Figure 1: Sitting Options for Two Grades**





విద్యార్థులు వారి స్థానం మారకుండా కూర్చునవలసిన అవసరం లేని సందర్భంలో Figure 1 లో చూపిన Seating arrangement ఉండవచ్చు. దీనిలో చిన్న చిన్న మార్పులు కూడా చేసుకోవచ్చు.

ఉదాహరణ:

- అనుకూలాలను బట్టి e-reading corner activity area ఏర్పరచుకోవచ్చు.
- తరగతి గదికి రెండు Doorలు ఉన్నట్లయితే, గదిని రెండు భాగాలుగా Card board గాని plastic glass గాని ఉపయోగించి లేదా స్థానికంగా లభ్యమయ్యే ఇతరములు (తడికె వెదురు మొదలైనవి)తో గాని విభజించుకోవచ్చు.
- క్రింది భాగం లోని 3 అడుగులు ఇటుకలతో గోడద్వారా విభజించి, పై భాగం పైన సూచించిన విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయుడు ఒకరికొకరు కనబడే విధంగా గదిని మార్చుకొనవచ్చును.



Classroom arrangement by giving temporary partitionFigure 2: Sitting Options for Four Grades





**OPTION -3**

మూడు లేదా నాలుగు తరగతులు ఒకే గదిలో నిర్వహించాల్సి వచ్చినపుడు Figure 2 ను ఎన్నుకొనవచ్చు. దీనిలో వివిధ తరగతుల విద్యార్థులు కలిపి సామూహిక అభ్యసన కృత్యాలు నిర్వహించుటకు వీలు కలుగుతుంది.

ఉదాహరణ:

- ఈ విధానాన్ని తరగతి బయట, ఆవరణంలో కూడా అమలుచేయవచ్చు.
- టి.ఎల్.ఎమ్. ప్రాముఖ్యతను నిర్లక్ష్యం చేయకుండునట్లుగా వనరుల ప్రాంతాన్ని స్పష్టంగా హద్దులు గీయబడి ఉండాలి.
- ఉపయోగించిన తరువాత టి.ఎల్.ఎమ్. ను వాటి యథాస్థానంలో ఉంచేటట్లు విద్యార్థులను భాగస్వామ్యం చేయాల్సి ఉంటుంది.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వయంగా తయారుచేసిన టి.ఎల్.ఎమ్. గాని ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన టి.ఎల్.ఎమ్. గాని వినియోగించవచ్చు.

Figure 3: Space Utilisation for MG Classrooms




వివిధ తరగతులకు చెందిన విద్యార్థులను సమూహాలుగా ఒకేచోట ఏర్పరచు పరిస్థితిలో, దానిని నిర్వహించే విధానాన్ని Figure 3 విశదీకరిస్తున్నది.

ఇక్కడ విద్యార్థులు 3 గ్రూపులుగా (1,2 తరగతులు, 3, 4 తరగతులు మరియు 5వ తరగతి) విభజించబడ్డారు.


1వ, 2వ తరగతులకు ఒకే భావనను ఉపాధ్యాయుడు బోధించవలసినపుడు 1 మరియు 2 తరగతులను ఒక సమూహంగా ఏర్పరచడం 3, 4 తరగతులకు ఒకే భావనను బోధించవలసినపుడు 3, 4 తరగతులకు సమూహంగా కూర్చోబెట్టడం జరుగుతుంది. ఇది విద్యార్థులలో Peer tutoring మరియు స్వీయ అభ్యసనకు కూడా దోహదపడుతుంది. 5వ తరగతిని మూడవ సమూహంగా ఏర్పరచడం ద్వారా వారి అభ్యసనంపై ఉపాధ్యాయుడు ఏకాగ్రత చూపగలుగుతాడు.



బహుళ తరగతి అనునది గదిలోని పూర్తి స్థలాన్ని ఉపాధ్యాయుని ఆలోచనలకు అనుగుణంగా అందుబాటులోని వనరులను ఉపయోగించి ఎలా తయారుచేసుకోవాలో సూచిస్తుంది.

- కృత్యాల కొరకు ప్రత్యేక స్థలం, వనరులను భద్రపరచుట కొరకు స్థలం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.
- 2 లేదా 3 అడుగుల ఎత్తుకు గద్దెను నిర్మించుట ద్వారా గదిలోని ఒకవైపు గోడను 5 సెక్షన్లుగా విభజించుకోవచ్చు.
- గద్దెల పైభాగంలో విద్యార్థులచే తయారుచేయబడిన కృత్యాలు, చార్టులను ప్రదర్శించుటకు వాడవచ్చు.
- సాధారణంగా కొన్నిసార్లు తరగత గదికి రెండు తలుపులు ఉంటాయి. వీటిని విద్యార్థుల సురక్షిత Entry మరియు Exit లుగా ఉపయోగించవచ్చు.
- 1, 2 తరగతులకు సంబంధించిన గోడ క్రింది భాగాన్ని Black / Chalk Board గా వాడవచ్చు.
- ఈ స్థలంలో తరగతి / స్థాయికి సంబంధించిన Charts, Posters ఆటవస్తువులు, Story Book మొదలైన వాటిని ఉండవచ్చు.
- అన్ని తరగతుల విద్యార్థులను పర్యవేక్షించుటకు వీలుగా ఉపాధ్యాయుని స్థలాన్ని ఏర్పరచుకోవలసి ఉంటుంది. విద్యార్థుల ఏకాగ్రతను పెంపొందించుటకు గదిని flexible పార్టిషన్లు ఏర్పాటుచేసుకోవాలి.

**Figure 4: Arranging the MG Classrooms**




OPTION -4 OPTION -5

విద్యార్థుల సంఖ్య అధికంగా గల ఒక పెద్ద పాఠశాలను ఒకే తరగతిగదిలో నిర్వహించవలసి వచ్చినపుడు అన్ని వనరులను సరియగు సౌకర్యాలను అమర్చుకోవలసి వచ్చినప్పుడు Figure 4లోని Option -4, Option - 5 ఉపయోగపడవచ్చు.

- బోధనా పద్ధతులు, నిర్వహించు కృత్యాలను దృష్టిలో ఉంచుకుని, వివిధ తరగతులు ఒక్కచోట నిర్వహించు అవసరాలను దృష్టినందుకొని గదిని అమర్చుకోవలసి వుంటుంది.
- ఈ విధానంలో ఉపాధ్యాయుని స్థానం ముఖ్యంగా పిల్లలందరికీ ఉపాధ్యాయులు అందుబాటులోకి సులువుగా వచ్చేటట్లు, అదేవిధంగా టీచర్, పిల్లలందరినీ సులువుగా చేరేటట్లు అమర్చుకోవలసి వుంటుంది.
- విద్యార్థులందరికి బ్లాక్ బోర్డ్ కనిపించేటట్లుగా, వారికి కేటాయించబడిన అభ్యసన కృత్యాలు నిరాటంకంగా నిర్వహించుకునేటట్లుగా గదిని అమర్చుకోవలసి వుంటుంది.
- విద్యార్థులు అభ్యసన కృత్యం గురించి ఉపాధ్యాయునితో చర్చించిన తరువాత వారంతట వారు కృత్య నిర్వహణ కొరకు సమూహములుగా వలయాకారంలో కూర్చునే వెసులుబాటు ఉండేటట్లు గది అమరిక ఉండాల్సి వుంటుంది.

పైన పేర్కొనబడిన seating arrangement ను మీ అవసరాలను బట్టి మీకు అనుకూలమైన పద్ధతిలో మార్చుకుని ఏ విధానం సరైనదో సరిపోల్చుటకు అవసరాలకు అనుగుణంగా ఉపయోగించవచ్చు.

## కృత్యము

మీ పాఠశాల స్థితికి అనుగుణంగా తరగతి గది పరిమాణం, గదిలోని అందుబాటులోగల స్థలం దృష్టిలో ఉంచుకొని Seating Arrangement ఎలా చేస్తారు? మీ పాఠశాల పరిస్థితులకు అనుగుణంగా అవసరమైనపుడు మార్పులు, చేర్పులు చేసుకోగలిగే విధంగా సూచనలు విపులంగా వివరించండి.

## విద్యార్థులను సమూహాలుగా విభజించుట

విద్యార్థులను తరగతి వారి సమూహాలుగా విభజించుటకు, అందరు విద్యార్థులను పర్యవేక్షించ గలిగే విధంగా, క్రింది అంశాలను ముందస్తుగా పరిగణనలోకి తీసుకోవాలి.

- విద్యార్థులను ఎన్ని సమూహాలుగా విభజించాలి?
- సమూహం యొక్క పరిమాణం, సమూహముల సభ్యుల సంఖ్య
- చిన్న సమూహంలోని బాలురు, బాలికల సంఖ్య
- ఏ రకమైన కృత్యాలు, కృత్యాలు నిర్వహించునపుడు ఉత్పన్నమయ్యే శబ్దము

ఒక తరగతిలోని విద్యార్థుల వయసు, పరిణతిని దృష్టిలో ఉంచుకొని పరిస్థితులకు తగినట్లుగా మార్చుకోగలిగే ఇతర పద్ధతులను కూడా ఎన్నుకొనవచ్చు.

- ఉపాధ్యాయుల ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరం లేని అభ్యసన కృత్యాలను విభజించుకుని, వివిధ సామర్థ్యాలు, జట్టు కృత్యాల ద్వారా అభ్యసనం తరగతి మొత్తం కృత్యాలు, బాలుర, బాలికల ప్రాతినిధ్యం పరిగణనలోకి తీసుకుని నిర్వహించవలసి ఉంటుంది. వివిధ రకాల వ్యక్తిగత కృత్యాలు ఉదా: నోటీస్ బోర్డులో చేతివ్రాత అభ్యసనం సామాన్యశాస్త్రం గణితంలోని చిన్న చిన్న ప్రయోగాల నిర్వహణ, చరిత్ర పుస్తకాలను చదవడం మొదలైన ఇతర ఆసక్తిగల అంశాలు నిర్వహించుట వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి.
- వివిధ తరగతులలో ఒకే చోట కూర్చోబెట్టడం, పలు సబ్జక్టులను బోధించడం, అభ్యసనంలో జెండర్ సమ ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

సమయానుకూలంగా బహుళ తరగతి బోధనా వ్యూహాలను మార్చుకోగలగడం అనునది, విద్యార్థులందరూ బాలురు, బాలికలు తేడా లేకుండా బోధనాభ్యసన కృత్యాలలో క్రియాశీలంగా పాల్గొనగలగడం, తరగతి గదిని మరింత సమర్థవంతంగా విద్యార్థులు పరస్పరం అభ్యసించగలిగేలా రూపాంతరం చెందుటకు చాలా ముఖ్యమైన అంశం అనునది గమనించాలి.

## స్థల వినియోగం

- తరగతి గదిలో విద్యార్థులు ఒక కృత్యము నుండి మరొక కృత్యం నిర్వహించుటకు అవరోధాలు లేకుండా చూడడం.
- ఎక్కువ శబ్దాన్ని కలిగించే కృత్యాల నిర్వహణకు ప్రత్యేకస్థలం కేటాయించడం, తద్వారా వ్యక్తిగత అభ్యసనానికి ఆటంకం కలుగకుండా చూడడం.
- పాఠశాల పనివేళల్లో drawing, geometrical designs మొదలైన కృత్యాల కొరకు కొంత సమయాన్ని కేటాయించుట, మరియు వాటిని జట్లలో, జతలుగా నిర్వహించడం.
- Drawing, Role Plays మొదలైన వాటిలో ఎక్కువ విద్యార్థులు పాల్గొనే కృత్యాల నిర్వహణ కొరకు ప్రత్యేక స్థలం కేటాయించుట.

## సమయమును, సమర్థవంతంగా వినియోగించుట

వివిధ తరగతుల వివిధ సమూహాలుగా గల విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాన్ని పొందుటకు, ముందస్తు ప్రణాళిక రచించుకోవడం, విషయ బోధన, కాలనిర్ణయ పట్టికను రూపొందించడం, బోధనా పద్ధతి, కృత్యాల నిర్వహణ వంటి అంశాలలో ఉపాధ్యాయులు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుంది.

- సంసిద్ధతా సమయాన్ని పెంచడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకొనుట
- అభ్యసనమును పెంచుటకొరకు రకరకాల సమూహ నమూనాలను మరియు వ్యక్తిగత అభ్యసనమును ఉపయోగించుట.
- రెండు తరగతులకు వీలయినంత వరకు కలిపి అభ్యసనము కల్పించుట
- రాబోవు సంవత్సరాలలో బోధించిన విద్యాప్రణాళిక పునరావృతం కాకుండా చూసుకోవాలి.

మీరు తరగతిలో ప్రవేశించినప్పుడు మీరు కొన్ని ఆశయాలతో విద్యార్థులను తరగతుల వారీగా విభజించిన, మీరు సృజనాత్మక కార్యకలాపాలు జరపడానికి ఎక్కువ సమయం ఆదా అవుతుంది. ఇలా వయస్సు రీత్యా, తరగతి వారీగా ఉండే మీ ఆశయాలు బహుళ తరగతి పరిస్థితులకు అవసరమైన కార్యకలాపాలను రూపొందించుకోవడానికి ఎంతో సహాయపడతుంది.

- 1, 2 తరగతుల విద్యార్థులకు Posters, Charts, A V Aids తోపాటు ఉపాధ్యాయుల సహకారం ఎక్కువ అవసరం.

- 3, 4 తరగతుల విద్యార్థులకు సహచరబోధన (peer tutoring) సహకారంతోపాటు పరస్పర అభ్యసనం, జట్టు కృత్యాలు ఎక్కువ అవసరం. ఇంకా నిఘంటువు, అభ్యాసదీపికలు కూడ అంతే అవసరం.
- 5వ తరగతి విద్యార్థులకు వ్యక్తిగత అభ్యసనం, ఉపాధ్యాయుని సహకారంతో పాటు సమస్యాసాధనా అభ్యసన కృత్యాలు ఎక్కువ అవసరం అవుతాయి.

**సంధర్భం-1 :** 5 తరగతులకు ఒకేసారి అభ్యసన కృత్యాలు నిర్వహించేటపుడు క్రింది కృత్యాల కొరకు సమయాన్ని కేటాయించవలసి వుంటుంది.

- ఒక పాఠ్యాంశం పూర్తి అయిన తరువాత ఆ పాఠ్యాంశాల్ని ఆ తరగతికి / జట్టుకు పునరాభ్యాసం కల్పించుట.
- మరొక తరగతికి నూతన పాఠ్యాంశము బోధించడం
- మూడవ (మరొక) తరగతికి లేదా గ్రూపులో చదవడం.
- నాలుగు తరగతికి లేదా గ్రూపుకి గణితం అభ్యాస కృత్యాలు, లేదా భాషయందు వ్రాత పనులు
- 5వ గ్రూపుకు లేదా తరగతికి Peer, group activity లేదా సామాన్య శాస్త్రంకు సంబంధించిన క్షేత్రపర్యటన
- వివిధ కృత్యాలను స్థానిక వనరులకు కళలు, చేతిపనులు (Craft forms) పిల్లలకు అనుభవం గల అంశాలతో అనుసంధానం చేయడం
- విద్యార్థులు కూర్చుండడానికి స్థలాన్ని కేటాయించడంతోపాటు బ్లాక్ బోర్డ్ కొరకు ప్రత్యేక స్థలం కూడా చాలా ముఖ్యం.
- తరగతి గదిలో జరిగే పరస్పర చర్య (classroom interaction) అనంతరం Feedback, Corrections చేయడం ఉపయోగకరం.
- రోజువారీ సమీక్ష మరియు మరుసటి రోజుకే ప్రణాళిక

**సంధర్భం-2 :** ఒక ప్రత్యేక సమయంలో ఒక కృత్యం అన్ని తరగతులకు కలిపి నిర్వహించుటకు క్రింది చర్యలు తీసుకోవలసి వుంటుంది.

- స్వేచ్ఛాయుత కృత్యాలు (Open Task activities) అభివృద్ధిపరచుటకు, పాఠ్యప్రణాళికను నిర్వహించుటకు ఎక్కువ సమం కేటాయించుట
- కృత్యాల నిర్వహణలో బాధ్యతలను పీరియడ్ల వారీగా సమయానుకూలంగా విద్యార్థుల మధ్య విభజించి అప్పగించుట.

- అన్ని వయసుల విద్యార్థులకు అనుగుణంగా ఒక సాధారణ కృత్యములు ఎన్నుకోవడం బహుళ తరగతి పాఠశాలలు చాలా ముఖ్యం.
- ఒక్కొక్క కృత్యానికి ఒక్కొక్క విద్యార్థిని, మరియు సహకరించడానికి బృందాన్ని ఎన్నుకునే బాధ్యతలను, అప్పగించుట. వారానికి / పక్షానికి ఒకసారి రొటేషన్ విధానంలో విద్యార్థుల బాధ్యతలు వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా మార్చుట.
- విద్యార్థి వారీగా వారికి కేటాయించబడిన బాధ్యతలు – విధుల పట్టిక సహకరించే విద్యార్థుల వివరాలు పొందుపరుచుట.
- వారికి అవగాహన కల్పించుట నిబంధనలు రూపొందించుట ఉదా: సమూహమునకు నాయకత్వం.
    - జట్టు సభ్యులకు, తోటి తరగతి విద్యార్థులు (Classmates) కు, ఉపాధ్యాయునికి సహకరించుట
    - జట్టు కృత్యములు అందరూ భాగస్వామ్యయ్యేట్లు చూడడం. బెదిరింపులు లేకుండా అందరూ కలిసి పనిచేసి, కలిసి నేరుచకునేటట్లు చూడడం.
    - జట్టు కృత్యం యొక్క ఫలితాలను ఇతర గ్రూపు సభ్యులతో, తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులకు పంచుకోవడం.

## క్రమశిక్షణాయుత తరగతిగది ఏర్పాటు

తరగతి గదిలో వివిధ అభ్యసన కృత్యాలు నిరంతరాయంగా జరగడానికి విద్యార్థులు క్రమశిక్షణతో మెలగవలసి వుంటుంది. తొలి దశలోనే విద్యార్థుల ప్రవర్తనా నియమాలను ఏర్పరచి వర్తింపజేసిన దీర్ఘకాలంలో వారికి ఎంతో తోడ్పడుతుంది. విభిన్న సామర్థ్యాలుగల విద్యార్థుల సమూహంను ఉపాధ్యాయుడు బహుళ తరగతి బోధన సమర్థవంతంగా నిర్వహించుట కొరకై విద్యార్థులు కొన్ని నియమాలను పాటించవలసి వుంటుంది. అందుకు అవసరమైన సమయాన్ని కేటాయించాలి.

విద్యార్థులలో సానుకూల దృక్పథం అలవడడానికి క్రింది కొన్ని జాగ్రత్తలు పాటించవలసి వుంటుంది.

- పాఠశాల ప్రారంభమైన మొదటి వారంలో, విద్యార్థులకు నూతన వాతావరణం పట్ల అవగాహన కలుగజేయడం. విద్యార్థులకు వివిధ బాధ్యతలు కేటాయించడం, పాఠశాలలోని వనరులను క్రమపద్ధతిలో సరైన స్థలంలో అమర్చడం, శుభ్రంగా ఉంచడం, బాగా ప్రతిస్పందించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేయడం.
- నిబంధనలు పాటించడం వల్ల, పాటించకపోవడం వల్ల జరిగే పరిణామాలు నిర్ణయించడం, మంచి, చెడు అలవాట్లను సూచించే వివిధ రంగుల stickers ను వాడకం, నిబంధనలు పాటించిన వారికి

ప్రోత్సాహకంగా Appreciation Certificate అందజేయడం, సానుకూలమైన పరిపుష్ఠి (feedback) ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సానుకూల వాతావరణం కలిగించడం.

- చెడు అలవాట్ల పర్యవసానాలను విద్యార్థులకు పదే పదే చెప్పడం వల్ల ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, పిల్లలను ద్వేషించడం, శిక్షించడం వల్ల పరివర్తన చెందకపోవడంతోపాటు విద్యార్థులు మరింత చెడు అలవాట్లకు లోనయ్యే ప్రమాదముంటుందని గుర్తించడం. విద్యార్థుల చెడు ప్రవర్తనను ఉపాధ్యాయుడు ప్రదర్శించే కొన్ని చర్యలు లేదా ప్రవర్తన తేడాల ద్వారా విద్యార్థులు తాము చేసే తప్పును ఇక ఏమాత్రం సహించరని అర్థంచేసుకుంటారు, మరియు తరగతిలో క్రమశిక్షణ ఉల్లంఘించకుండా కొన్ని నియమాలు పాటించవలసి ఉంటుందని తెలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మొదట్లో కొంత భారంగా అనిపించినప్పటికీ ఇలా రోజు విద్యార్థులకు తొలి దశలో శిక్షణ ఇచ్చిన వారిలో పరివర్తన గమనించవచ్చు.
- ప్రతి విద్యార్థి నుండి ఉపాధ్యాయుడు ఏ రకమైన ప్రవర్తనను ఆశిస్తున్నారు. విద్యార్థులకు తెలియజేయడం.
- తరగతిగది ప్రవేశ మార్గం వద్ద విద్యార్థులు నిర్వహించిన కృత్యాలు ప్రదర్శించడం, తద్వారా విద్యార్థులు అభ్యసన కృత్యాలలో స్వయంగా పాల్గొనడంతోపాటు మంచి క్రమశిక్షణ అలవడుతుంది.
- విద్యార్థులను ఏదో ఒక కృత్యంలో నిమగ్నం చేసినట్లయితే వారిలో క్రమశిక్షణ నెలకొల్పడానికి వీలవుతుంది.

## ప్రతి విద్యార్థి యొక్క అభ్యసన సామర్థ్యాన్ని గుర్తించడం

బహుళ తరగతి పాఠశాల, సాధారణ పాఠశాల కంటే మిశ్రమ వయస్సుగల పిల్లలు ఒకే తరగతి గదిలో కూర్చోవడం వల్ల, తరగతిలో విభిన్నమైన అవసరాలు, అంచనాలు / ఆకాంక్షలతో విద్యార్థులు ఉంటారు.

'అందరూ నేర్చుకావాలి' అని ప్రధాన లక్ష్యంగా బహుళ తరగతి ఉపాధ్యాయుడు ముఖ్యమైన బాధ్యత తీసుకోవాలంటే, విద్యార్థుల అవసరాలు ఎంత వరకు తీర్చబడుతాయి మరియు ఎంత వరకు క్రమబద్ధీకరింబడతాయి, అందుకు తగు అనుకూలమైన పరిస్థితులు ఎలా కల్పించవలసి ఉంటుంది అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది.

ఇది జరగాలంటే పిల్లల్లో వ్యక్తిగత బేధాలుంటాయని, ప్రతి విద్యార్థి భిన్నంగా నేర్చుకుంటారని అందుకు వైవిధ్యమైన చికిత్స (differential treatment) అవసరమని ఉపాధ్యాయుడికి తెలిసి ఉండాలి. వివిధ మార్గాల ద్వారా ప్రతి విద్యార్థి అవసరాలు క్రింది విధంగా తీర్చవచ్చు.

- మిశ్రమ వయస్సు లేదా సామర్థ్యాలు మరియు జెండర్ ప్రమేయం లేకుండా బాలబాలికల మధ్య పరస్పర చర్య (Interaction) ఉండడం వల్ల మేథోపరమైన వికాసం, ప్రేరేపణ, భాషా నైపుణ్యాలు అభివృద్ధి, పదజాలం మెరుగుపరచడం జరుగుతుంది.
- ఒక సమూహం విద్యార్థులు, ఇతర సమూహాల విద్యార్థుల నుండి భిన్నంగా ఉండవచ్చు, మరియు అదే వయస్సులో ఉన్న పిల్లలు విభిన్న కారణాల వల్ల విభిన్నంగా నేర్చుకుంటారు, అందుకు అభ్యాసకుల లక్షణాలకు అనుగుణంగా విషయాన్ని రూపొందించాలి.
- పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులలో సర్వసాధారణంగా వారికి ఉండే భయం, ఆందోళనను పోగొట్టడానికి సహాయం చేయండి. ఒకసారి ఉపాధ్యాయుని పట్ల వారికి విశ్వాసం కలిగిన, వారు పాఠశాల పట్ల గర్వపడుతారు, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతారు. వారు ఉపాధ్యాయుడు సంరక్షణలో సరైన విధంగా ప్రవర్తిస్తారు.
- విద్యార్థులు తమ జీవన పరిస్థితుల కుటుంబ నేపథ్యాలు గురించి చెప్పుకునేవిధంగా పాఠశాల పట్ల వారికున్న ఆకాంక్షలు పంచుకునే విధంగా ఉపాధ్యాయుడు వారితో సంబంధాలు ఏర్పరచుకోవాలి.

## తరగతి నిర్వహణ

**మొదటి మెట్టు :** తరగతి యొక్క స్థలాన్ని సరిగ్గా వినియోగించుట కొరకు ప్రణాళిక తయారుచేయుట.

**రెండవ మెట్టు :** తరగతి గదిలో అందుబాటులోగల వినియోగించదగు నేల మరియు విద్యార్థులు కూర్చొనుటకు సీటింగ్ ప్లాన్ తయారుచేయుట. ఇట్టి ప్రణాళికలో అందుబాటులో గల ఫర్నీచర్, బ్లాక్ బోర్డ్, ఇతర వస్తువులను పూర్తిస్థాయిలో వినియోగించుటను పరిగణనలోకి తీసుకోవడం, అవసరమైనపుడు మార్పులు చేర్పులు చేసుకోగలగడం.

**మూడవ మెట్టు :** తరగతి గదిలో నిర్వహించదగు కృత్యాల పట్టిక విద్యార్థులు స్థాయిలకు అనుగుణంగా తయారుచేయుట.

| క్ర.సం. | తేది | వ్యక్తిగత / బృంద, జట్టు కృత్యం | విద్యార్థులలో ఆశించదగ్గ సామర్థ్యం లేదా నైపుణ్యం |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | | | |
| 4 | | | |

నాల్గవ మెట్టు : తరగతి గది నిర్వహణకు సంబంధించి మూడు పార్శ్వాలు (Dimensions) ని దాని సమర్థంగా వినియోగించుకునే ప్రణాళికను అర్థం చేసుకుని, విద్యాసంవత్సరం అంతానికల్లా, విద్యార్థుల వైయక్తిక భేదాలు, వారి అవసరాలు, వారి సామర్థ్యాలు వారి కుటుం నేపథ్యం దృష్టియందుంచుకుని సాధించాల్సిన ప్రగతిని నిర్వచించుకోవడం.

i. విద్యాసంవత్సరం అంతానికల్లా సాధించాల్సిన మొదటి, రెండవ, మూడవ ప్రాధాన్యతాంశాలు వ్రాయండి.

-----------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------

ii. విద్యార్థులు ఆసక్తులు, సామర్థ్యాలు వివిధ తరగతుల వారీగా పాఠశాల వారి నుండి ఏమి ఆశిస్తున్నారు వివరించండి.

-----------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------

## కృత్యాలు

పైన వివరించబడిన విధంగా తరగతి గదిని మీరెలా నిర్వహిస్తున్నారు?

1. మీ పాఠశాలలోగల అందుబాటులోని స్థలాన్ని సమర్థంగా వినియోగించు ప్రణాళిక రచించుటకు మీరు ఏయే అంశాలను దృష్టిలో ఉంచుకుంటారు

-----------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------

-----------------------------------------------------------------------------

2. తరగతిగదిలోని Furniture, Black Board మరియు ఇతర వస్తువుల అమరికను సూచించు Layout ను పటం రూపంలో గీయండి.

## కృత్యము

విద్యార్థుల నుండి ఆశించదగు ప్రవర్తనా మార్పుల కొరకు నిర్దేశించి కృత్యాలను వ్రాయండి. ఇవి తరగతి బోధనా నిర్వహణకు బాగా ఉపయోగపడతాయి. వీటిని పక్షాల (15 రోజులు) వారీగా నిర్వహించుకోవచ్చు

| తేది | వ్యక్తిగత / జట్టు కృత్యం | విద్యార్థుల సామర్థ్యం, నైపుణ్యాల పరంగా ఆశించదగు ప్రవర్తన |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

## కృత్యము

తరగతి వారీగా విద్యాసంవత్సరం అంతానికల్లా సాధించాల్సిన అంశాలను మొదటి, ద్వితీయ, తృతీయ ప్రాధాన్యతాంశాలను గుర్తించండి.

| తరగతి | మొదటి ప్రాధాన్యత | రెండవ ప్రాధాన్యత | మూడవ ప్రాధాన్యత |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | | | |
| 4 | | | |
| 5 | | | |

## సమర్థవంతంగా బోధనా ప్రక్రియను నిర్వహించుట

మీరు పాఠశాలలో ఎంత సమర్థవంతంగా అన్ని తరగతులను నిర్వహించగలరు అనునది అనేక కృత్యాలను ఒకే సమయంలో ఎలా నిర్వహించాలో మీ ముందస్తు సన్నద్ధతపై ఆధారపడి ఉంటుంది. మీరు ప్రత్యక్ష పర్యవేక్షణలోగాని పరోక్షంగాగాని విద్యార్థులకు మీరు నిర్వహించే బోధనా వ్యూహాలను ఎన్నుకోవడం లోనే మీకు నిజమైన పరీక్ష ఎదురవుతుంది. మీరు ప్రత్యక్షంగా బోధన నిర్వహించడమూ, లేదా తోటి విద్యార్థుల సహాయంతో మిగతా విద్యార్థుల అభ్యసన ప్రక్రియ కల్పించడం లేదా విద్యార్థులను వారే స్వయంగా

అభ్యసన ప్రక్రియలలో నిమగ్నమయ్యేలా చెయ్యడం అనేది మీరు నిర్ణయించుకోవలసి ఉంటుంది. విద్యార్థులను గ్రూపులు వారీగా విభజించడం, వివిధ గ్రూపుల మధ్య కృత్యాల నిర్వహణ, వాటిలో అందరు విద్యార్థులు పాల్గొనేలా చూడడం, తదుపరి వివిధ పాఠ్యాంశాల నిర్వహణ కృత్యాలను సమర్థవంతంగా నిర్వహించడంలోనే మీకు సవాలు ఎదురవుతుంది.

## బోధన ప్రకియలో మీ ప్రమేయం

బోధన, అభ్యసన ప్రక్రియలో మీ ప్రమేయం వివిధ స్థాయిలలో దాని అవసరం గురించి క్రింది అంశాలు మీకు ఉపయోగపడవచ్చు.

- విద్యార్థులను వేర్వేరు స్థాయిల వారిని ఒక గ్రూపుగా విభజించుట, వీలయినంత వరకు జట్టు కృత్యాన్ని మరింత Homogenous గా మార్చుటకు ప్రయత్నించుట.
- విద్యార్థులంతా ఒకరితో ఒకరు కలిసి పరస్పరం సహకరించుకుంటూ కృత్యాలు నిర్వహించుట, అదే సమయంలో వారి వారి అభ్యసన గమనంతో ముందుకు పోవడానికి అవకాశం ఇవ్వటం, తద్వారా నిర్దేశించిన సామర్థ్యాలు కలిసి సాధించుట.
- నైపుణ్యాల సంబంధిత సబ్జెక్టుకు విద్యార్థులను సమూహాలుగా విభజన చేయాలి గాని ఇతర అభ్యసన అంశాలకు ఒకే తరగతి విద్యార్థులుగా భావించాలి.
- CWSN, అభ్యసన లోపాలుగల పిల్లల సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని, అందరు విద్యార్థులకు సూచనలను ఇవ్వడం, ఈ పిల్లలు కూడా మిగతా పిల్లలతో సమానంగా సామర్థ్యాలు సాధించేలా చూడడం. ఇలాంటి పిల్లలకు ఉపాధ్యాయుడు ఒక సహాయకుడిగా జట్లలలో అభ్యాసాలు చేయడానికి ఇతర పిల్లల అభ్యసన గమనానికి సరిపోయే విధంగా వారికి తోడ్పడడం. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుడు ఇట్టి పిల్లలు సమర్థవంతంగా నేర్చుకునేలా ప్రత్యేక కృత్యాలు, worksheets తయారు చేసి అమలుచేయడం తద్వారా అందరు విద్యార్థులు ప్రగతి చూపేలా శ్రద్ధవహించడం.
- బహుళ తరగతి లోని వివిధ స్థాయిలు గల విద్యార్థులకు అనుగుణంగా వివిధ రకాల worksheets ఉదా: ఉపాధ్యాయ – మార్గదర్శనంలో నిర్వహించే కృత్య ప్రతాలు, జట్టు అభ్యసన కృత్య పత్రాలు మరియు వ్యక్తిగత అభ్యసన కృత్య పత్రాలు మొదలైనవి.

## విషయము యొక్క స్వభావాన్ని అనుసరించి కృత్యాల నిర్వహణ

బోధించు విషయం యొక్క స్వభావం, ఉద్దేశ్యం ననుసరించి కృత్యాలు నిర్వహించు నిర్ణయం ఉపాధ్యాయులదే. కొన్ని సందర్భాలలో వివిధ స్థాయిల విద్యార్థులతో సమ్మిళిత జట్టు అవసరం, కొన్ని సందర్భాలలో విద్యార్థులు కొందరికి Peer tutoring అవసరముంటుంది. మరికొందరిని నియోజనాల ద్వారా

వ్యక్తిగతంగా స్వీయ కృత్యంలలో పాల్గొనజేయడం, ఉపాధ్యాయ మార్గదర్శిగా వారి సహచర నేతృత్వంలో స్వయంగా అభ్యసించే అవకాశం ఇవ్వడం జరుగుతుంది. ఇవన్నీ కూడా విషయ స్వభావం ననుసరించి ఉపాధ్యాయుడు మాత్రమే నిర్ణయించగలుగుతారు. ఇందుకు రెండు విధానాలు ఉన్నాయి. అవి

- ఒక తరగతిలో సారూప్య సామర్థ్యం ఉన్న విద్యార్థుల సమూహం. ఇవి రెండు రూపాలుగా ఉన్నాయి. సామర్థ్యం లేదా సాధన సమూహాలుగా మరియు చిన్న చిన్న అభ్యసన సమూహాలుగా మొదటి రకం సమూహాలు వారాల పాటు బోధన చేయడానికి అర్థశాశ్వత ప్రాతిపదికన ఏర్పడతాయి. రెండవ రకమైన సమూహాలు ఆకస్మికంగా ఉంటాయి మరియు సాధారణంగా తక్కువ వ్యవధిలో నిర్దిష్ట పనుల కోసం ఉంటాయి.
- చిన్న సమూహ అభ్యాసం, సాధారణంగా ఒక చిన్న సమూహానికి పనిని కేటాయించడం మరియు వారు, ఆ పనిని పూర్తి చేస్తారని ఆశించడం జరుగుతుంది. ఇది వ్యక్తిగత అభ్యసనంకంటే మరింత ప్రభావవంతంగా ఉంటుంది మరియు సానుకూల ఫలితాలను ఇస్తుంది. విద్యార్థులను చిన్న చిన్న సమూహాలుగా లేదా ఎక్కువగా సజాతీయ సమూహాలలో ఉంచడం సరిపోదు. సమూహాలు లేదా జట్లు గరిష్ట స్థాయిలో ప్రభావవంతంగా ఉండాలంటే, సామాగ్రి మరియు బోధనలో వైవిధ్యత ఉండాలి, అలాగే విద్యార్థి అవసరాలు, వారి సామర్థ్యాల స్థాయికి అనుగుణంగా ఉండాలి.

## బహుళ తరగతి పరిస్థితులకు అనుగుణంగా విద్యాప్రణాళిక పునః సందర్శన మరియు అనువర్తన

ఈ క్రింది సూచనలు బహుళ తరగతి ఉపాధ్యాయులకు బహుళ తరగతి బోధనకు ప్రత్యేక కృత్యాల నిర్వహణకు దోహదపడతాయి.

- వేర్వేరు తరగతులలోని ఒక సబ్జెక్టుకు సంబంధించిన ఒకేరకమైన విషయాలను గుర్తించుట
- అన్ని తరగతులకు అనువైన కాలనిర్ణయపట్టిక తయారుచేయుట
- తరగతులవారీగా తరగతిని అవసరమైనపుడు నిర్వహణ చేయగల సామర్థ్యాలుగల విద్యార్థి నాయకులను గుర్తించుట.
- విద్యాప్రణాళికను అనుసరించి పాఠ్యపుస్తకాలకనుగుణంగా పాఠ్యపథకాలు రూపొందించుట
- యూనిట్ ప్రణాళికలను, రోజువారీ ప్రణాళిక, పీరియడ్ ప్రణాళికలుగా విభజించుట
- తరగతులు నిర్వహించడానికి, కృత్యాలను ఎన్నుకోవడం
- విద్యార్థులను వివిధ గ్రూపులుగా విభజించుట, అలా చేయడానికి హేతుబద్ధత ఏమిటో తెలపాలి.
- వ్యక్తిగత మరియు బృంద / జట్టు అభ్యసనం కొరకు కృత్య పత్రాలు రూపొందించుట
- వివిధ తరగతుల విద్యార్థి బృందాలకు బోధనా కృత్యాల ప్రదర్శన నిర్వహించుట.
- విద్యార్థుల దైనందిన, మరియు స్థానిక ఉదాహరణలకు విషయాంశాలను సమన్వయపరచుట.

- విద్యార్థులు వ్యక్తిగత అభ్యసన కృత్యాలు అమలుపరుచుట.
- నిరంతర మూల్యాంకనం ద్వారా ఎప్పటికప్పుడు ప్రగతి సమీక్షించుట.
- మూల్యాంకన ప్రతాలను రూపొందించుట
- విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను (కళలు, ఆటలు మొదలైనవి) అభివృద్ధిపరచుట, సమయం కేటాయించడం.

ఇవిగాక ఇతర చాలా అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించవలసి ఉంటుంది. అందులో వివిధ పద్ధతులలో విద్యార్థులను మదింపు చేయడం, వివిధ తరగతుల విద్యార్థుల మధ్య ఉండే అవరోధాలను అధిగమించి వారికి వ్యక్తిగత శ్రద్ధ పెట్టే మార్గాలు, వారికి సులభంగా అవగాహన చేసుకోవడానికి సరళమైన, సరియైన భాషను ఉపయోగించడం మరియు అవసరమైన లోప నివారణ చర్యలు చేపట్టడం మొదలగు చర్యలు చేపట్టాలి.

## వివిధ పరిమాణంలో గల జట్లకు చెప్పవలసిన పాఠ్యాంశాలను గుర్తించడం

బహుళ తరగతి గదిలో తరగతుల సంఖ్యపై ఆధారపడి పాఠ్యప్రణాళిక రూపొందించవలసి వుంటుంది. అనగా మొత్తం వేర్వేరు తరగతులకు సంబంధించి 18 సబ్జెక్టుల బోధన, ఇందుకు కావలసిన సన్నద్ధత, ప్రణాళిక తయారి మొదలైనవి పరిగణనలోకి తీసుకోవలసి వుంటుంది.

పాఠ్యప్రణాళిక అమలుచేయుటకు ముందు తీసుకోవలసిన చర్యలు, బోధనా వ్యూహాలు, కావలసిన సామగ్రి, కృత్యప్రతాలు తయారీ మొదలైనవి నిర్వహించవలసి ఉంటుంది.

తరగతి నిర్వహణ సమయంలో జట్టు కృత్యాలను ఇవ్వడం, విద్యార్థి నాయకులకు కృత్యాలను కేటాయించడం, అందరు విద్యార్థులకు వ్యక్తిగత కృత్యాలను ఇవ్వడం మొదలైనవి నిర్వహించవలసి ఉంటుంది.

తరగతి నిర్వహణ అనంతరం పాఠ్యప్రణాళికను ఇంకా పెద్ద బృందాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవడం ద్వారా సమీక్షించుకోవడం, అభివృద్ధిపరచడం మరింత వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యామ్నాయ కృత్యాలను రూపొందించవలసి వుంటుంది. (నమూనా పాఠ్యపథకం Box – 1 ని చదవండి)

## వివిధ తరగతుల అభ్యసన ప్రక్రియల అనుసంధానం

వివిధ తరగతుల విషయాంశాలను సమీకృతం చేస్తూ (integrate) బోధించగలిగే అంశాలను మీరు గుర్తించవచ్చు. ఇలా బోధించడానికి మీకు ఆయా అంశాలపట్ల సమగ్ర అవగాహన అవసరం. ఆయా అంశాలలోగల ఉప అంశాలను బోధన అభ్యసన ప్రక్రియ నందుగల అన్ని అంశాల దృష్టినందుంచుకొని సంధానపరచుకోవలసి వుంటుంది. ఇలాంటి బోధనా పద్ధతిని అవలంబించేటప్పుడు విద్యార్థుల ఆసక్తులకు

అనుగుణంగా అంశాన్ని ఎంచుకోవలసి వుంటుంది. ఈ బోధన జరిపేటపుడు మీరు కూడా నేర్చుకుంటూనే ఒక సహ పరిశోధకుడిగా వ్యవహరించవలిస వుంటుంది.

దీనికై ముందస్తు సన్నద్ధత, ఉదాహరణకు అవలంబించవలసిన బోధనా పద్ధతి, విషయాంశాల ఎన్నిక, ఆ అంశంపై వివిధ తరగతుల వారీగా కృత్య ప్రతాల తయారీ అవసరం.

విద్యార్థులు వ్యక్తిగతంగా సాధన చేయుటకు అనువుగా ఉండాల్సి వుంటుంది. కృత్యప్రతాలు కూడా అందుబాటులోగల రిఫరెన్స్ మెటీరియల్ కు అనుకూలంగా మరియు తరగతిలో బోధించబోవు ఎంపికచేయబడిన విషయాంశానికి అనుగుణంగా తయారుచేయవలసి ఉంటుంది.

ఆర్ట్, క్రాఫ్ట్ మరియు మ్యూజిక్ లాంటి వాటిని బోధనా ప్రక్రియలో ఉపయోగించాలి. స్థానిక అవసరాల దృష్ట్యా బోధనలో తదనుగుణంగా మార్పు చేయడం, అవసరమైనపుడు, భాషాబోధన జరిపేటపుడు సంభాషణలు నిర్వహించడం చర్చా పద్ధతి చేపట్టడం మరియు సంగీతం, నాట్యం వంటివి కూడ ఉపయోగించాలి.


ముఖ్యంగా విద్యార్థులు అనేక వనరులను ఉపయోగించవలసి ఉంటుంది. ముఖ్యంగా ప్రాజెక్ట్ నిర్వహణలో పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర రిఫరెన్స్ బుక్స్, Av aids, community మరియు ఇతర మానవ వనరులు వాడాల్సి ఉంటుంది. క్షేత్రపర్యటనలు, గెస్ట్ లెక్చర్స్, సినిమాలు, వీడియో, కథలు, నవలలు , వార్తాపత్రికలు మొదలైన వాటిని సమీకృతం చేసుకుంటూ సందర్భోచితంగా వాడవలసి ఉంటుంది.

## అభ్యసన కృత్యాలకు అనువైన కాలనిర్ణయ పట్టిక

అన్ని తరగతుల విద్యార్థులకు సరైన అభ్యసన కృత్యాలు నిర్వహించడానికి అనువైన కాలనిర్ణయ పట్టికలు తయారుచేసుకోవలసి ఉంటుంది. ఇతర తరగతుల విద్యార్థులకు ఆటంకం కలుగకుండా ఎలాంటి గ్రూపు కృత్యాలు నిర్వహించగలమో ఎన్నుకోవలసి వుంటుంది, బిగ్గరగా చదవడానికి బదులు వ్రాయడం, బొమ్మలు గీయడం వంటి కృత్యాలు ఇతర తరగతుల నిర్వహణకు దోహదపడతాయి.

సమీకృత యూనిట్ రూపొందించడం కోసం అభ్యసన కార్యకలాపాలు ఒక క్రమంలో అభివృద్ధి చేయాలి. అందుకోసం సాధ్యమైనంత వరకు ఎక్కువ వైవిధ్యాన్ని లక్ష్యం చేసుకోవాలి. అందువల్ల ఒక శీర్షిక లేదా విషయం (Theme) ఆధారంగా ఎంపికచేసుకున్న యూనిట్లో వివిధ తరగతుల విద్యార్థులు ఒకే తరగతిగా చిన్న చిన్న జట్లలలో జతలుగా మరియు కొన్నిసార్లు వ్యక్తిగతంగా కూడ పనిచేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో, ఇతర విద్యార్థులతో సమాజంలోని వ్యక్తులతో, వివిధ అభ్యసన సామగ్రి, కంప్యూటర్, సాఫ్ట్ వేర్ తో పరస్పర చర్య జరుపుతారు.

క్రింది పటం (Box-1) విద్యార్థులకు ఒకేసారి భిన్న తరగతులకు కృత్యాలు ఎలా నిర్వహించవచ్చో సూచిస్తుంది. విషయం నీరు, ఆహారం, ఏవైనా కావచ్చు. విద్యార్థుల బౌద్ధిక వికాసాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ తరగతులకు కృత్యాలు రూపొందించాలి.




1వ రోజు: అంశాలు: భూమి, నీరు మరియు వాయు రవాణా మార్గాలు – బస్సులు, విమానాలు, ఓడలు, జలాంతర్గాములు మొదలైనవి కృత్యాలు: కథ చెప్పడం, చర్చ మరియు వర్క్‌షీట్. నైపుణ్యాలు: పరిశీలన, భావప్రసారం, అనుమితి (Inference).

2వ రోజు: అంశాలు: ప్రాముఖ్యత: రోజువారీ ఉపయోగం – జీవనం కోసం – జలచరాలు, నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తి, వృత్తిపరమైన ఉపయోగం – చేపలు పట్టడం, వ్యాపారం మొదలైనవి. కృత్యాలు: కథ చెప్పడం (V/L, L/M, V/S), చర్చ (V/L, L/M, ఇన్పెర్), చిట్ గేమ్ (L/M, V/S, నేచురలిస్ట్) మరియు పద్యం. నైపుణ్యాలు: పరిశీలన, వర్గీకరణ, జరగబోయేది ఊహించడం మరియు కమ్యూనికేషన్.

3వ రోజు: అంశాలు: వాహనాల రకాలు: ఆకారం. కృత్యాలు: ప్రయోగం (B/K, నేచర్., L/M), చర్చ (V/L, L/M, ఇంటర్). అంశాలు: రంగు. కృత్యాలు: ప్రయోగం (నేచర్., L/M), చర్చ (V/L, L/M, ఇంటర్.). అంశాలు: తేలడం మరియు ఎగరడం. కృత్యాలు : కథలు చెప్పడం (V/L, L/M, V/S), ప్రయోగం (B/K, నేచర్., L/M), చర్చ (V/L, L/M, ఇంటర్.). నైపుణ్యాలు: పరిశీలన, భావ్రపసారం, అనుమితి.

4వ రోజు: అంశాలు: రోజువారీ ఉపయోగించిన మరియు వృధా అయ్యే ఇంధనాల రకాలు, కొరతను నివారించడానికి చర్యలు. కృత్యాలు: వ్యర్థాలను లెక్కించడం (ఇంట్రా. L/M), చర్చ (V/L, L/M, ఇంటర్.), ఇంధన విక్రయం దృశ్యం (B/K, V/L, ఇంట్రా), పోస్టర్ మేకింగ్ (V/L, V/S, ఇంటర్.). నైపుణ్యాలు: కొలత, విశ్లేషణ, పరిశీలన, అనుమితి.

5వ రోజు: అంశాలు: కాలుష్య సంబంధిత కృత్యాలు : కథ చెప్పడం, చర్చ మరియు వర్క్ షీట్. నైపుణ్యాలు: పరిశీలన, భావప్రసారం, అనుమితి. కార్యకలాపాలు: కథచెప్పడం (V/L, L/M, V/S), రోల్ ప్లే మరియు చర్చ (V/L, L/M, ఇంటర్). నైపుణ్యాలు: పరిశీలన, అనుమితి.

6వ రోజు: అంశాలు: దూరం మరియు కాలానికి సంబంధిత కృత్యాల కథలు చెప్పడం (V/L, L/M, V/S) మరియు రోల్ ప్లే. నైపుణ్యాలు: పరిశీలన అనుమతి

7వ రోజు: అంశాలు: భూమిపై రవాణా గురించిన వాస్తవాలు, వివిధ రవాణా సంబంధిత అంశాలను సవరించడం. కార్యకలాపాలు: భాగస్వామ్యం / చర్చ (V/L, L/M) మరియు వర్క్ షీట్. నైపుణ్యాలు : పరిశీలన, భావ్రపసారం మరియు డ్రాయింగ్ అనుమితులు మరియు సాధారణీకరణలు.

Source: Adapted from personal classroom teaching practices.

Box-1 అనేది ఒక నమూనా. ఇది వివిధ విద్యార్థుల కోసం విభిన్న నైపుణ్యాలుగా ఎలా విభజించవచ్చో తెలిపే ఒక సమగ్ర ఆలోచన.

## తరగతి వారీ బోధనాభ్యసన సామాగ్రి

బోధనాభ్యసన సామాగ్రిని వినియోగించడానికి వీలుగా అనువైన జట్లను తరగతుల వారీగా విభజించుకుని వారికి అనుగుణంగా టి.ఎల్.ఎమ్. తయారుచేయవలసి వుంటుంది. సాధారణంగా బహుళ తరగతి పాఠశాలల్లో అన్ని తరగతులకు సరిపోయేంత స్థలం, వనరులు అందుబాటులో ఉండదు. కాబట్టి వీలయినంతగా అందుబాటులోగల స్థానిక వనరులను, స్థానికంగా రూపొందించబడిన వస్తువులు, కృత్య పత్రాలు, కృత్యాలు మరియు స్థానిక సంస్కృతికి సంబంధించిన విజ్ఞానం వంటి వాటిని టి.ఎల్.ఎమ్.గా వినియోగించవలసి వుంటుంది. ఇవి అభ్యసనకు దీర్ఘకాలంపాటు ప్రభావంతంగా ఉంటుంది. ఇదే

సమయంలో కృత్యపత్రాలు తరగతుల మధ్య పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది. కాబట్టి వేర్వేరు తరగతుల కొరకు వేర్వేరు సామాగ్రియైన ఛార్ట్లు, ఇతర పుస్తకాలు, డిక్షనరీలు, పిక్చర్ బుక్స్, Encyclopedia మొదలైన వాటిని తరగతి బోధనను ఆసక్తికరంగా ఉండుటకు వాడవచ్చు. తరగతి గదిని మరింత ఆకర్షణీయంగా తయారుచేయడానికి ఆటవస్తువులు, బొమ్మలు, సైన్స్, గణితం కిట్స్, కథల పుస్తకాలు, రిఫరెన్స్ పుస్తకాలు, సంగీత వాయిద్యాలు తోపాటు, పేపర్, పెన్సిల్లు, క్రేయాన్స్, కలర్ మార్కర్స్, వైట్ బోర్డ్, పటాలు, మోడల్స్, చార్టులు మరియు రంగులు మొదలైనవి అందుబాటులో ఉంచాలి. అందుబాటులోని వనరుల సహాయంతో పాఠశాల టి.ఎల్.ఎమ్. కొరకు వినియోగించాల్సిన బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకొని టి.ఎల్.ఎమ్. రూపొందించుకోవాలి. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల నుండి బోధనాభ్యసన సామగ్రిగా రూపొందించుకొని, బోధనలో ఏకీకృతం చేయడంలో మీ నైపుణ్యం దాగి ఉంటుంది. ఉదాహరణకు వర్క్ షీట్ లు తక్కువ ఖర్చుతో చదవడంతోపాటు వివిధ సబ్జెక్టులైన గణితం, సామన్యశాస్త్రం, సాంఘికశాస్త్రాల అభ్యసనకు ఎంతో తోడ్పడుతుంది.

## అభ్యసన సామాగ్రిగా స్థానిక వనరులు

- పాఠశాల యొక్క ఆవాసప్రాంతం: రాష్ట్రం, జిల్లా, మండలాలు, భాష, వృక్ష, జంతుజాలాలు.
- గ్రామం / మండలం / జిల్లా / రాష్ట్రం యొక్క చరిత్ర: చారిత్రక ప్రదేశాలు, కట్టడాలు, చారిత్రక వ్యక్తుల మరియు సంస్కృతి, ముఖ్యమైన చారత్రక సందర్భాలు.
- కళలు – సంస్కృతి: పండుగలు, జాతరలు, ఆటలు, సాంప్రదాయ కళలు, వృత్తులు, సాంప్రదాయ సంగీతం, సాంప్రదాయాల నృత్యాలు
- Economy జీవనవిధానం, పాలన, పర్యాటకరంగం,

ప్రాథమిక తరగతుల కోసం వర్క్ షీట్ లను వివిధ దృష్టాంతాలతో విద్యార్థులకు స్నేహపూర్వకంగా ఉండడానికి తయారు చేయవచ్చు. అదేవిధంగా నిరూపితమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి సరిపోతుంది. ఇలాంటి వర్క్ షీట్స్ ఒక నిర్ధిష్ట సమయంలో ఇతర పాఠ్యాంశాలలో ఉండే భావనల బోధనకు వర్తింపజేయవచ్చు. స్థానికంగా లభించే సామగ్రిని ఉపయోగించడం, సులభంగా లభించే వనరులతో చిన్న బోర్డులు, ఫ్లాష్‌కార్డులు మొదలైన వాటిని రూపకల్పన చేయడం వల్ల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులపై బోధనాభ్యసన ప్రక్రియలు గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

స్థానిక వనరులను ఉపయోగించి టి.ఎల్.ఎమ్. తయారుచేసుకొనేటపుడు స్థానిక మొక్కలు, పుష్పాలు, స్థానిక పంటలు, స్థానికంగా లభించే బొగ్గు, సున్నం, మట్టి లాంటి వనరులు, ఇళ్ళల్లో వాడిన Tins, Cans, పాలడబ్బాలు, సైకిల్ పార్ట్స్ మొదలైనవి కూడా టి.ఎల్.ఎమ్.గా వినియోగించుటకు ఉపయోగించవచ్చు.

తరగతి గది కృత్యాలు క్రింది అంశాలు దృష్టిలో పెట్టుకుని రూపొందించుకోవాలి.

- ఒక కథలోని అంశాలను బొమ్మల రూపంలో చూపించడం ద్వారా ఆరోజు చెప్పాల్సిన పాఠ్యాంశానికి విద్యార్థులను సన్నద్ధం చేయవచ్చు.
- పాఠ్యాంశం ఆధారంగా ఒక కార్డుపై కృత్యాన్ని వ్రాయవచ్చు.
- ఫ్లాష్ కార్డ్స్ లో పదాలను వ్రాసి, ఆయా పదాల సహాయంతో విద్యార్థులచే వాక్యాల నిర్మాణం చేయించవచ్చు.
- పిల్లలు వ్యక్తిగతంగా, సొంతంగా, పదాలను ఉపయోగించి వాక్యనిర్మాణం చేయించడం కోసం ప్రత్యేక ఫ్లాష్ కార్డ్స్ తయారు చేయవచ్చు. తద్వారా విద్యార్థులు సొంతంగా నేర్చుకునే అవకాశం పెంచవచ్చు.

టి.ఎల్.ఎమ్. తయారీలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం వలన విద్యార్థులకు ఆ పాఠ్యాంశం పట్ల ఆసక్తి కలుగుతుంది. అలాగే మీ సమయాన్ని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకోవచ్చు. Workbook తయారీలో కూడా పెద్ద తరగతుల విద్యార్థులను భాగస్వామ్యం చేయడం వల్ల కూడా స్థానిక సంస్కృతి సంప్రదాయాలతో అనుసంధానం చేయవచ్చు. ఇది విద్యార్థులకు పాఠ్యాంశాన్ని స్పష్టంగా మరియు చక్కగా అవగాహన చేసుకోవడానికి వీలవుతుంది. దీని సందేశం ఏమిటి అంటే సాధ్యమైనంత వరకు ఉపాధ్యాయులు బోధనను స్థానిక పరిసరాలకు అన్వయింపచేయాలి మరియు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించాలి.

**కృత్యం : తరగతి మొత్తం మరియు జట్లుగా**

**సమూహ కృత్యాలు (10 నిమిషాలు)**

- మిశ్రమస్థాయి సమూహంలో మీ ప్రశ్నల ఆధారంగా చర్చ.
  - ఏ జంతువులు చెట్టును ఉపయోగిస్తాయి?
  - ప్రజలు చెట్టును దేనికి ఉపయోగిస్తారు?
  - చెట్టు యొక్క ప్రయోజనాలు ఏమిటి?
- విద్యార్థులు చేసిన పనిని ఒకరుకొకరు చూసుకోవడానికి సమూహాల మధ్య వర్క్ షీట్లను మార్పిడి చేస్తారు.

**మొత్తం తరగతి కార్యకలాపాలు (10 నిమిషాలు)**

- చెట్టును ఉపయోగించి చెట్టు మరియు జంతువుల చిత్రాలను వేలాడదీయండి.
- విద్యార్థులు స్వయంగా ఫలితాన్ని గమనించి, తనిఖీ చేస్తారు.
- చర్చ యొక్క ఫలితాలను తనిఖీచేయండి మరియు చార్ట్ లను పూరించండి.
- భాగాన్ని దాచడానికి కార్డ్-బోర్డ్ ముక్కను ఉపయోగించడం ద్వారా పాఠాన్ని సమీక్షించడానికి కార్డ్-బోర్డ్ ముక్కను ఉపయోగిస్తూ చిత్రాన్ని ఒకేసారి కనబడకుండా చిన్న చిన్న బాగాలుగా కనబడేటట్లు కార్డ్-బోర్డ్ జరుపుతూ విద్యార్థులను చిత్రంలో ఏమి గమనించారో అడగండి.
- స్టిక్కింగ్ గేమ్ ఆడేందుకు విద్యార్థులకు మార్గనిర్దేశనం చేయండి. (ఆయా చిత్రాలపై పదాలు రాసిన కార్డ్లను ఉంచడం)

## 5. అనువైన బోధనా వ్యూహాల అనుసంధానం

ఆయా పీరియడ్లలోని బోధనాంశాలను బట్టి విద్యార్థి అభ్యసనానికి దోహదపడినట్లైతే ఉపాధ్యాయుడికి పలు రకాల బోధనావ్యూహాలను అమలుపరిచే స్వేచ్ఛ ఉంటుంది. అది క్రింది అంశాలపై ఆధారపడి ఉంటుంది.

- బోధనావ్యూహంలో ఏ దశలో ఉపాధ్యాయుల ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరముంటుంది.
- బోధనావ్యూహంలోని ఏ దశలో పిల్లలు సొంతంగా చదువుకోవడం కృత్యాలు నిర్వహించడం, సొంతంగా వర్క్బుక్ చేయగలుగుతారు.
- ఏ దశలో విద్యార్థులు జట్లుగా నాయకుని సహాయంతో పరస్పరం నేర్చుకొనగలుగుతారు.
- ఏ ఏ కృత్యాలు ఉపాధ్యాయునిపై ఆధారపడకుండా విద్యార్థి బృందాలు చేయగలుగుతారు.

క్రింద పేర్కొనబడిన వ్యూహాలను అనుసరించి మీరు కృత్యాలు నిర్వహించవచ్చు. కాని అవి మీరు ఎన్నుకొన్న పాఠ్యాంశంపై ఆధారపడి ఉంటాయి.

**వ్యూహం 1 : అన్ని తరగతులకు కలిసి బోధించగల పాఠ్యాంశాన్ని (పాఠం / యూనిట్) ను ఎన్నుకోవడం.**

అన్ని తరగతుల విద్యార్థులతో కలిపి బోధించడానికి వీలగు పాఠ్యాంశాన్ని ఎన్నుకొని దానికి కళలు, సంగీతం మొదలగు వాటిని జోడించి మొత్తం తరగతి కృత్యంగా

బోధించవచ్చు. ఈ సందర్భంలో ఉపాధ్యాయుడు అందరికి ఒకేరకమైన బోధనా పద్ధతి. మరియు బోధనాభ్యసన అనుభవాలు కలిగిస్తారు. విద్యార్థులు కూడా వారి తరగతి వారీగా కాకుండా అందరూ ఒకేరకమైన సామర్థ్యాలను సాధించాలని ఆశించడం జరుగుతుంది.

ఉదాహరణ: మీరు క్రింది తరగతులకు 1-10 నుండి గణనను బోధించాలని అనుకున్నట్లయితే మల్టీగ్రేడ్ తరగతి గదిలోని అన్ని సమూహాలను ఒక వృత్తాంతం చెప్పడం ద్వారా సంఖ్యలను క్రింది విధంగా వివరించవచ్చు.

ఒకరాజు ఉండేవాడు, అతనికి యువరాణి ---------------------------------- 1

గత రెండు రోజులుగా ఆమె అనారోగ్యంతో ఉంది ----------------------------- 2

**ముగ్గురు వైద్యులు ఆమెను సందర్శించారు** -------------------------------- 3

నాలుగు మందులు సూచించబడ్డాయి ------------------------------------ 4

ప్రతి ఐదు గంటలకు, ఆమె పౌష్టికాహారం తీసుకునేలా చేయబడింది ---------- 5

ఆరు రోజుల్లో ఆమె ఆరోగ్యం నయం అయినట్లు అనిపించింది. --------------- 6

ఏడవ రోజు, ఆమె మంచం మీద నుండి లేచింది -------------------------------- 7

ఎనిమిదో రోజు తల్లికి ఒక విషయం చెప్పింది ------------------------------------ 8

రాబోయే తొమ్మిది రోజులు ప్రతిరోజు ఒక చాక్లెట్ తినాలనుకుంటున్నాను -------- 9

పదవరోజు, ఆమె పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉంది ---------------------------10

**వ్యూహం 2 : ఒక తరగతికి ప్రత్యక్ష బోధన చేస్తూ మిగిలిన తరగతులకు వ్యక్తిగత అభ్యసన కృత్యాలు ఇవ్వడం.**

ఉపాధ్యాయులు ఒక తరగతిలోని ప్రత్యక్ష బోధన జరుపుటకు ఎన్నుకుని, మిగిలిన తరగతులకు అవసరాన్నిబట్టి తోటి విద్యార్థుల నాయుకుడి ద్వారా గాని, పిల్లలను స్వయంగా వారంతట వారే చదువుకునేలా ప్రోత్సహించి గాని లేదా వర్క్ బుక్స్, కృత్యాలు నిర్వహించేట్లు ప్రోత్సహించడం ద్వారా గాని బహుళ తరగతులను నిర్వహించవచ్చు. ఈ ప్రక్రియలో గణితం, భాషాబోధనకు ఉపాధ్యాయుని కృత్యాలు చేయడానికి రెండేసి రోజుల చొప్పున నాలుగు జట్లకు రొటేషన్ పద్ధతిలో క్రింది ఉదాహరణ మాదిరిగా నిర్వహించవచ్చు. ఒక్కొక్క జట్టుకు ఎంత సమయం కావాలో ఉపాధ్యాయుడు నిర్ణయించుకోవాలి, ఉపాధ్యాయుని నేతృత్వంలో పనిచేసి జట్లకు, తోటి విద్యార్థుల నాయకుల ఆధ్వర్యంలో పనిచేసి జట్లకు ఎంత సమయం అవసరమో ఉపాధ్యాయులు నిర్ణయించుకోవాలి. వివిధ కృత్యాల మధ్య పొందికను ప్రోత్సహించడానికి ప్రతిరోజు ప్రతి

సబ్జెక్టును బోధన చేసేముందు చేసిన తరువాత వారు ఏమి చేస్తున్నారో అది ఎందుకు నిరంతరంగా చేస్తున్నారో గుర్తుచేసుకోవడం చాలా ముఖ్యం.

**Box – 3.4**

| మొదటి రోజు | రెండవ రోజు | మూడవ మరియు నాల్గవ రోజు |
|---|---|---|
| ఉపాధ్యాయుడు దాదాపు అరగంట పాటు ఆరోజు బోధన చేసే అశంపై, జట్లుగా ఎలా విభజన చేయాలి, ఒక్కొక్క జట్టుకు ఏ పనిని ఇవ్వాలి, సమవయస్కులు విద్యార్థుల నాయుకుడిని ఎంపికచేయడం, వారి పాఠతను నిర్దేశించడం వంటి అంశాలపై సాధారణ శిక్షణ ఇవ్వడంలో గడిపాడు.<br>పాఠశాల మొదటి సగం రోజు గణితానికి అంకితం చేయబడింది. ఉపాధ్యాయుడు 45 నిమిషాలు మొత్తం పాఠశాలకు కూడిక మరియు తీసివేత భావన అన్ని తరగతులకు మరియు సమూహాలను వివరిస్తాడు. ఇది చాలా వరకు ఇంటరాక్టివ్ సెషన్.<br>గ్రూప్ 1 : ఉపాధ్యాయులు సరళమైన కూడిక మరియు తీసివేత సమస్యల సాధనకు బోధనను నేతృత్వం వహిస్తారు.<br>గ్రూపు 2: సమవయస్కుల నాయకుని ద్వారా స్వీట్లు, కొమ్మలు, అగ్గిపెట్టెలు, సీసా కార్క్ లు మొదలైనవి ఉపయోగించి భావనను వివరిస్తారు.<br>గ్రూపు 3: ఇద్దరు – ఇద్దరు పిల్లలతో కూడిన జతలతో జట్లుగా సమస్యలను మౌఖికంగా సాధనచేయించి, ఆపై నల్లబల్లపై సరళమైన అభ్యాసాలు చేయించడం<br>గ్రూపు 4: పాఠం చివరలో అభ్యాసాలు ఇవ్వడం. పాఠశాల సమయంలో రెండవ భాగం, భాషకు అంకితం చేయబడింది: ఉపాధ్యాయుడు 45 నిముషాలు ఒక కథను చెప్పడానికి వెచ్చిస్తాడు మరియు తాను ఇంటివద్ద వ్యాకరణం యొక్క ప్రాథమిక అంశాలు, మరియు పదాల ద్వారా సరళ వాక్యాలను అభ్యాసం చేయడానికి తాను తయారు చేసిన కొన్ని అభ్యసాలను వివరిస్తాడు. | విషయానికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతాయి. కాని అవే జట్లు వంతులు వారీగా పనిచేస్తాయి. | ఉపాధ్యాయుడు స్థానమార్పిడి పద్ధతిలో కూడికలు మరియు వ్యవకలనాల బోధనలో ఒక అడుగు ముందుకు వేయడానికి నిర్ణయిస్తాడు. ఇప్పుడు ఉపాధ్యాయుడు 3వ సమూహానికి బోధన మొదలు పెడతారు. నిర్దేశించిన సమయానికి జట్టు కార్యకలాపాలు సామగ్రి మరియు పద్ధతులలో కొద్దిపాటి మార్పులతో కొనసాగుతాయి. |

| మొదటి రోజు | రెండవ రోజు | మూడవ మరియు నాల్గవ రోజు |
|---|---|---|
| గ్రూపు 1: వాక్యం పూర్తి చేయడానికి పదాలను పూరించడం మరియు బ్లాక్ బోర్డుపై వాక్యాలను ఎలా రూపొందించాలో వంటి అభ్యాసాలు ఉపాధ్యాయుడు జట్లలతో చేయించడానికి సమయాన్ని వెచ్చిస్తాడు.<br>గ్రూపు 2: పీర్ లీడర్ ఫ్లాష్ కార్డులపై పదాన్ని వ్రాస్తాడు. మరియు పిల్లలకు ఆ పదాలను కలపడానికి సహాయపడుతుంది.<br>గ్రూపు 3: జతలుగా ఏర్పడిన విద్యార్థులు ఒక పాఠంలో కొన్ని పంక్తులను చదవడానికి ఒకరికొకరు సహాయం చేస్తుంది. మరియు వాక్యాలు ఎలా ఏర్పడ్డాయో మౌఖికంగా అర్థం చేసుకోవడానికి ఆపై అందించిన వర్క్ షీట్ లపై వ్రాయడానికి స్వతంత్రంగా పనిచేయడానికి సహకరిస్తుంది.<br>గూపు 4: పిక్చర్ కార్డ్‌లు, పదాల (వర్డ్) కార్డ్‌ల సహాయంతో వాక్యం కార్డులతో అనుబంధిత పదాలను గుర్తించి వారి నోట్ బుక్స్ అసంపూర్ణ వాక్యాలను పూరింపచేయాలి. | | |

**వ్యూహం 3 :** **అన్ని తరగతులకు చెందిన వేర్వేరు సామర్థ్య స్థాయిగల ఒకే విషయాన్ని బోధించుట.**

మాదిరి పాఠ్యాంశ బోధన కొద్ది నిమిషాల పాటు పూర్వ భావనల పరిచయంతో మొదలై ప్రస్తుత పాఠ్యాంశం పట్ల పిల్లలను సమాయత్తం పరచడంతో మొదలవుతుంది. బహుళ తరగతి బోధనలో ఉపాధ్యాయుల పూర్తిస్థాయిలో సన్నద్ధమయితే తప్ప అందరు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధించలేరు. తరగతి ప్రారంభంలో కొన్ని నిమిషాలపాటు Revision మరియు Practice చేసినపుడే పిల్లల స్థాయికి తగిన బోధన అభ్యసన ప్రక్రియ నిర్వహించగలం.

ప్రతి విద్యార్థి సమాధానాలు ఇవ్వగలిగే విధంగా, అనగా ప్రతిభావంతులైన పిల్లలకు హెచ్చుస్థాయి ప్రశ్నలు, Peer Supportive విద్యార్థులకు మధ్య స్థాయిలో, Teacher Supportive విద్యార్థులకు నిమ్నస్థాయిలో ప్రశ్నలు అడగడం ద్వారా విద్యార్థులు సమాధానాలు ఇవ్వగలుగుతారు. తద్వారా వారు ప్రేరణ పొందగలుగుతారు. తద్వారా తరగతి నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుంది.

ఉపాధ్యాయులు మొదటి Whole class activity చేయడం, తదుపరి గ్రూప్ యాక్టివిటీ చేయించడంపైన శ్రద్ధ వహించాలి.

అవకలన బోధనా ప్రక్రియ (Differential Teaching) లో వివిధ తరగతుల నుండి అన్ని వయస్సులు, పలు సామర్థ్యాలు గల విద్యార్థులను సమూహ పరచడానికి ఉపాధ్యాయుడిని అనుమతినిస్తుంది. ఉపాధ్యాయుడు సాధారణ అంశాలపై దృష్టి పెడుతూ, మొత్తం సమూహాన్ని ఒకటిగా భావించి బోధన చేస్తారు. మరియు బేధాత్మకమైన పనులు మరియు కృత్యాలు అనుసరించబడతాయి. ఈ విధానం పిల్లలందరూ, ఇచ్చిన సమయసారణి ప్రకారం ఒకే సబ్జెక్టును నేర్చుకునేలా అనుమతిస్తుంది. ప్రతిజట్టు తరగతివారీగా తమకు అప్పగించిన పనులు / కృత్యాలు నిర్వర్తిస్తారు. విద్యార్థులు తమ తరగతి తోటి విద్యార్థులతో ఆచరణాత్మక అభ్యసాలు చేయడం లేదా అందరూ కలిసి ఆటలు ఆడటం జరుగుతుంది.

బాక్స్ 3.5 క్రమానుగుణంగా ఏవిధంగా షెడ్యూల్ రూపొందించవచ్చో వివరిస్తుంది. ఉపాధ్యాయుడు వేరువేరు కాఠిన్య స్థాయి కలిగి, విభిన్న అభ్యాసాలను వేరువేరు జట్లకు పాఠ్యాంశంలోని ఒక విభాగాన్ని బోధించడంలో ప్రధానపాత్ర వహిస్తాడు. అలాంటి ఉదాహరణ క్రింది వ్యూహంలో వివిధ తరగతులకు, సామర్థ్యాల స్థాయి విభిన్నంగా ఉన్న విద్యార్థులకు ఒక భావనను ఎలా బోధించాలో తెలియజేస్తుంది.

పట్టిక – 3.5

| అభ్యాసాలు మరియు కార్యకలాపాలు | | | కావలసిన ఉపయుక్త వస్తువులు |
|---|---|---|---|
| **ఉపాధ్యాయుని నేతృత్వం** | **తోటి నాయకుడు** | **జట్టు కృత్యాలు** | **ఇద్దరు భాగస్వాములుగా కృత్యం** |
| ఒకటి నుండి మూడవ తరగతి పిల్లలను ఐదు గ్రూపులుగా విభజించి వారి యొక్క ఎత్తు మరియు బరువులను నమోదు చేయమనాలి. | తోటి నాయకుడు ఇక్కడ సహాయ పడతాడు | కొలతలకు సంబంధించి జాబితాను 1-3 తరగతుల మొత్తం విద్యార్థుల మూడు నుండి ఐదు జట్లలో విభజించాలి. ఆ తరువాత ఉపాధ్యాయుడు విద్యార్థులను, వారి వయస్సు, ఎత్తుల ఆధారంగా ప్రొఫైల్స్ వ్రాయించాలి. వ్రాసేటప్పుడు విద్యార్థులు ఎత్తును (ఫీట్, సెం.మీ. లలో) మరియు బరువులను కి.గ్రా., పౌండ్స్ లో) కొలుస్తారని అవగాహన చేసుకుంటారు. మరియు ఎత్తుల తేడాలతో బరువులో తేడాలుంటాయని పరీక్షిస్తారు. | ఎత్తులు, బరువుల కొలమానాలపై స్పష్టత వచ్చిన తర్వాత ఎత్తు మరియు బరువు కొలతలకు సంబంధించి పాఠ్యపుస్తకం లోని పాఠం చివరిలో ఉన్న సమస్యలు పరిష్కరింపజేయాలి. |

| | | | |
|---|---|---|---|
| పెద్ద తరగతులైన 4-5 తరగతులను ఐదు జట్లుగా విభజించండి. ఆయా జట్లకు ప్రతి విద్యార్థి నమోదు చేసిన వయస్సు మరయు బరువుతో కూడిన వివరాలు పట్టికను ముందస్తుగా తయారుచేసి అభ్యాస రూపంలో ఉపాధ్యాయుని పర్యవేక్షణలో ఇవ్వాలి. విద్యార్థులకు వచ్చే సందేహాలను వెనువెంటనే నివృత్తి చేసి, విద్యార్థుల practice book లో వివరాలు రాయాలి (40 నిమిషాలు) | తోటి పిల్లల నాయకుడి సహాయం ద్వారా సమూహాలలో అభ్యాసాలు నిర్వహించాలి | సమూహంలో అభ్యాసాల గురించి చర్చలద్వారా పాల్గొనవచ్చు. | అదే అభ్యాసాలు ప్రాక్టీస్ పుస్తకాలలో సాధన చేయించండి. ఉపాధ్యాయుని తనిఖీ తరువాత నోట్ పుస్తకాలలో రాయంచండి. |

ఈ విధముగా జరిగిన బహుళ తరగతి బోధన కొంతమేరకు బలోపేతం కావడానికి ఉపకరిస్తుంది. ఇక్కడ పిల్లలు మీరు మొదట్లో బోధించిన భావనలను పరిపుష్టి చేయడానికి వారు ఏం చర్చిస్తున్నారో చెప్పవచ్చు. అలాగే వారు వ్యక్తిగతంగా సాధించిన ప్రగతిని ఒక ఉత్సవం రూపంలో నిర్వహించుకుంటారు.

**వ్యూహం 4 :** బోధింపబడని జట్టు కృత్యాలు

బోధన అభ్యసన ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు నిర్వహించలేని తరగతికి ప్రత్యేక కృత్యాలు అమలుచేయాలి.

ప్రతిభావంతులైన విద్యార్థులు వారంతట వారే సమాచారాన్ని సేకరించడం ద్వారా పాఠ్యాంశాన్ని స్వయంగా అర్థంచేసుకుంటారు. విద్యార్థుల మానసిక, ఆరోగ్య స్థితిల ఆధారంగా బోధన అభ్యసన వ్యూహాలు నిర్ధారించుకోవలసి వుంటుంది. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక సమయం, ప్రత్యేక వ్యూహాలు అమలుచేయవలసి వుంటుంది. బహుళ తరగతులలో బోధన ప్రారంభమైన తరువాత విద్యార్థులు పాఠశాలకు ఆలస్యంగా చేరిన సందరాభలు ఉన్నాయి. అలాగే నెమ్మదిగా నేర్చుకుని విద్యార్థులకు, ఇతర విద్యార్థుల కంటే ఎక్కువ సమయం మరియు మద్దతు ఇవ్వవలసి ఉంటుంది. లేదా తరగతిలో బోధించే వివిధ సబ్జెక్టులకు సంబంధించి అదనపు సమాచారాన్ని ఆన్వేషించేందుకు తరగతిగది విడిచివెళ్ళవలసి ఉంటుంది. ప్రతి సందర్భానికి తరగతి గదిలోని వివిధ సమూహాలకు భిన్నమైన వ్యూహం అవసరం. ఏ తరగతులకి సమూహాలకు ఉపాధ్యాయుడు నేరుగా బోధించడో, అలాంటి సమూహాల అభ్యసన ఫలితాలు వారు ఏతరగతి చెందనవారో, దాని ఆధారంగా అంచనాలు ఉంటాయి. ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా బోధించలేనప్పుడు ఆ తరగతికి గల కృత్యాలు ఎలా నిర్వహించగలమో బాక్స్ 3.6 గమనించవచ్చు.

పట్టిక – 3.6

| సోపానాలు | విషయం | బోధన అవసరం లేని కృత్యాలు | ఏర్పాట్లు / నియమాలు / ఆశించే అంశాలు |
|---|---|---|---|
| సోపానం 1<br>సబ్జెక్టు 1 | **Language**<br>(i) **పదజాలం** | పిల్లలను తోటలోని లేదా పాఠశాల తోట సమీపంలోకి వెళ్ళనివ్వండి. అన్వేషణ ప్రారంభించే ముందు వారు తిరిగి వచ్చేముందు వారి నుండి ఏమి ఆశించారో వివరించండి.<br>ఈ సందర్భంలో వారు చాలా వరకు పదాలు మరియు వాక్యాల జాబితా చేయవలసి వస్తుందని మరియు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలిస్తూ, ఆలోచించి వివరణ ఇవ్వవలసి ఉంటుందని ఆశించడం జరుగుతుంది. | సాధ్యమైనంత వరకు పిల్లలు కొత్త పదాలు తమంతట తాము కనుక్కోవాలి. |
| | (ii) చదవడం | చదువుకునే చోటులో ఒక మూలలో (reading corner) స్థిరపడండి. చాలా పుస్తకాలను చదవండి. ప్రశ్నలు వేయండి అనేక సహిత్యాలను చదివి సమాధానాలను వెదకండి.<br>స్పెల్లింగ్స్ నేర్చుకోవడంలో పునరావృత పఠన సెషన్లు, సహాయపడుతాయి మరియు ఇది అంతర్నిర్మిత అభ్యాసం అవుతుంది. | వారంలో వేరు వేరు సమయాలలో తరచుగా చదువడానికి ప్రతి విద్యార్థికి అవకాశం ఇవ్వాలి. |
| | (iii) రాయడం | పదజాలం పీరియడ్లో తయారుచేసిన వాక్యాలు విద్యార్థులు ఒక పుస్తకం చేయవచ్చు. దానిని విద్యార్థులతో చదివించవచ్చు. | 15 పదాలు |
| | (iv) స్పెల్లింగ్ | పదజాలం జాబితా మరియు కొత్త వాక్యాలు వ్రాయగలరు | 15 వాక్యాలు |
| | (v) వ్యాకరణం | తరగతిని బట్టి నేర్చుకున్న పదాల లేదా వాక్యాల ఉక్తలేఖనం. | |

| సోపానాలు | విషయం | బోధన అవసరం లేని కృత్యాలు | ఏర్పాట్లు / నియమాలు / ఆశించే అంశాలు |
|---|---|---|---|
| సోపానం 2<br>సబ్జెక్టు 2 | **గణితం**<br>(i) **కొలతలు**<br>బస్సుస్టేషన్ నుండి పాఠశాల మధ్య దూరం విద్యార్థులు సరిగ్గా కొలవగలగాలి.<br>(ii) **సమితులు (Sets)**<br>(iii) **కాలం** | తరగతి గది నుండి ఉపాధ్యాయుని ఇంటి వరకు దూరాన్ని కొలవండి. మీటరు, ½ మీటర్ గురించి మాట్లాడండి.<br>మీటరు, ½ మీటరు, సెంటీమీటరు గురించి మాట్లాడండి. తరగతి గది నుండి పరిసరాలలో ఉన్న ముఖ్యమైన కట్టడం వరకు దూరాన్ని కొలవండి. m, ½ m, cm, డెక్కమీ., hm. km. మొదలైన వాటి గురించి మాట్లాడండి.<br>వివిధ బస్సులు మరియు కార్ల రంగులు వాటి చిహ్నాలు.<br>వ్యక్తుల సంఖ్య, స్త్రీ పురుషుల సంఖ్య మరియు వారి మధ్య చేధనం.<br>గడియారాన్ని గీయడం, సమయాన్ని గుర్తించడం. | పిల్లలను దూరాన్ని కొలవనివ్వండి, మరియు వారిని ఎలా కొలిచారో వివరించమనండి.<br>గుణకార పట్టిక ప్రదర్శనా పాఠం ఈ అంశం సులభంగా ఇమిడి పోతుంది. |
| సోపానం 3<br>సబ్జెక్టు 3 | **సాంఘికశాస్త్రం**<br>(i) **సైన్స్**<br>(ii) **భౌగోళిక శాస్త్రం**<br>(iii) **చరిత్ర** | ఒక దేశంలో నిర్దిష్ట పట్టణంలో ప్రదేశంలో వాతావరణం మరియు శీతోష్ణస్థితి | స్థానిక రుతువులు, వాతావరణాలను అర్థం చేసుకోవడం. మరియు కొలిచే సాధనాలను వినియోగించుకోవడం |
| సోపానం 4<br>సబ్జెక్టు 4 | **సృజనాత్మక కార్యకలాపాలు** | కార్ల యొక్క రంగులను చెప్పమనడము వేరువేరు రంగులను కలపడం, తమాషా నంబర్ ప్లేట్లను తయారుచేయడం మార్కెట్ వివిధ ఆహార రకాలు, పండ్లు కూరగాయలు. | పట్టణానికి సంబంధించిన పదజాలాన్ని ఉపయోగించండి., మరియు అభ్యాసాల చేయించండి. |
| సోపానం 5<br>సబ్జెక్టు 5 | **మతపరమైన / నైతిక విద్య** | స్థానిక భాషలో అభినయం (రోల్ ప్లే)<br>రోల్ ప్లే కోసం ఒక ఉదాహరణగా పట్టణంలో ఒక చిన్న దుకాణం. | |

| సోపానాలు | విషయం | బోధన అవసరం లేని కృత్యాలు | ఏర్పాట్లు / నియమాలు / ఆశించే అంశాలు |
| --- | --- | --- | --- |
| తరువాత సోపానం | **అన్ని సబ్జెక్టులను అనుసంధానం చేసి, వారం వారీ టైమ్ టేబుల్ లో పెట్టండి.** | | |

పై వ్యూహం అభ్యాసకుల కేంద్రీకృతం మరియు సామగ్రి ఆధారితం. ఇది బహుళ తరగతిగది బోధనలో నేరుగా బోధించబడని సమూహాలకు మరింత సముచితంగా ఉపయోగపడుతుంది.

**వ్యూహం 5 : సహచర, బోధన, వేరు వేరు వయస్సులు, వేరువేరు తరగతుల విద్యార్థులతో బోధనా వ్యూహం.**

ఈ విధానంలో సాధారణంగా ఒకే గది ఉన్నప్పుడు పెద్ద పిల్లలకు చిన్న పిల్లల జతచేస్తారు. పాఠం నేర్చుకోవడంలో సహాయం చేస్తారు. ఒక విద్యార్థి బోధకుడిగాను, మరొక విద్యార్థి, విద్యార్థి గాను ఉంటారు. బోధకుడు ప్రశ్నలు అడుగుతాడు కాని వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. విద్యార్థి మాత్రమే సమాధానాలు యిస్తాడు. బోధకుడు ప్రశ్నలను సాధారణ స్థాయి నుండి మెల్లమెల్లగా వివరణాత్మక స్థాయి వరకు స్థాయిని పెంచుకుంటూ విద్యార్థులు ఆలోచించి సమాధానాలు చెప్పేలా ప్రోత్సహిస్తాడు. అభ్యసన లోపాలు గల పిల్లలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఈ విధానం మంచి ఫలితాలు ఇస్తుంది.

ఈ వ్యూహం తరగతి ప్రారంభంలో లేదా మరియు ఇంతకు ముందు జరిగిన తరగతిలో ఉపాధ్యాయులు బోధించిన భావనలను బలోపేతం చేయడానికి peer tutoring (సహచర బోధన) సర్వసాధారణంగా ఉపయోగింపబడుతుంది. ఈ వ్యూహం అవలంబించడానికి

- ఆట ఆడే పద్ధతి ఉపయోగించడానికి తరగతిని రెండు సమూహాలుగా విభజించడం.
- విద్యార్థులు యాదృచ్ఛికంగా లేదా సారూప్య నైపుణ్య స్థాయిలు ద్వారా జత చేయబడతారు. వారికి ప్రతి జత అంటే బోధకుడు – విద్యార్థి జంటను ఒక బృందానికి కేటాయించబడుతుంది.
- బోధకుడు విద్యార్థికి ముందుగా అనుకున్న ప్రశ్నల అడుగుతాడు. సరైన జవాబులలో మార్కులు వేస్తారు.
- ప్రతి జతలో ఉన్న విద్యార్థి స్కోర్ ను కలిపి టీమ్ స్కోర్ ఇవ్వటం జరుగుతుంది.

-  ఇలా చేయడం వల్ల సమూహాల మధ్య పోటీ ఏర్పడుతుంది.
-  సహచరుల బోధనలో పాల్గొంటున్న బోధకుడు – విద్యార్థి, అలాగే బృందంలోని సభ్యులను ప్రతివారం మర్చాలి. ఇలా మార్చడం వల్ల అందరు విద్యార్థులు గెలుపొందే బృందంలో భాగస్వామ్యం పొందే అవకాశం ఉంటుంది.

రెమిడియల్ టీచింగ్ లో ఈ విధానం బాగా ఉపకరిస్తుంది. ఈ విధానం విద్యార్థులకే కాకుండా బోధకుడిగా వ్యవహరించే వారికి కూడా ఉపయోగపడుతుంది. విద్యార్థులు 'చదవడం' అనే ప్రక్రియలో "Pause, Prompt, and Praise" విధానంలో ఇది బాగా తోడ్పడుతుంది. బోధకుడిగా వ్యవహరించే వారు బిగ్గరగా చదవడం వల్ల విద్యార్థులు వినడం సామర్థ్యాన్ని పొందుతారు. అనుకరిస్తారు. తద్వారా వారు కూడా 'చదవడం' అనే సామర్థ్యాన్ని పొందగలుగుతారు. విద్యార్థి తప్పుగా చదువుతున్న సందర్భంలో కూడా బోధకుడు కొద్ది సమయం వేచివుండి విద్యార్థి పూర్తి వాక్యాన్ని చదివిన తరువాత తప్పులు సరిదిద్దే ప్రయత్నం చేయాలి. వీలయినంత వరకు బోధకుడు విద్యార్థి యొక్క తప్పులను ప్రశ్నలు ద్వారా సొంతంగా సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి.

**వ్యూహం 6 :** దైనందిన అనుభవాలను అభ్యసనంతో అనుసంధానం చేయడం.

విద్యార్థి యొక్క దైనందిన అనుభవాలు విద్యార్థులు స్వయంగా నేర్చుకోవడంలో ఏ ఇతర బోధనా విధానం కన్నా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఈ అనుభవాల నుండి అభ్యసన తోడ్పడే అదనపు కృత్యాలను రూపొందించవచ్చు. నిత్యజీవితంలోని అనుభవాలనుంచి ఉదాహరణ డబ్బుకు సంబంధించిన లావాదేవీలు నుండి గణితంలో అభ్యసన కృత్యాలు రూపొందించవచ్చు. నిత్యజీవితంలో వాడే నాణేలు, రూపాయిల నోట్లను ఉపయోగించి బోధన జరుపవచ్చు. ఒక దుకాణానికి తీసికెళ్ళి వస్తువులను, వాటి ధరలను చూపుతూ విద్యార్థి వారీగా నాణేలు, రూపాయి నోట్లను లెక్కించడం తద్వారా ఆయా ధరలకు కావలసిన మొత్తాలను కనుగొనుట, వివిధ ప్రశ్నలు వేయడం ద్వారా యింకా పై స్థాయి వరకు ఈ సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు.

క్రింద పేర్కొన్న ఉదాహరణలు గమనించండి.

**Box 3.7**

నమూనా **1 :** మైనారిటీల వేషధారణ

| వేషధారణ రకం, పేరు | రంగులు | రూపాలు | సామాగ్రి | తయారీదారుడు | ధరించే సందర్భం |
|---|---|---|---|---|---|

**Sample 2 :** సంప్రదాయ జానపద నృత్యం

| నృత్యం రకం, పేరు | ఇతివృత్తం | ఏ సంఘం దీనిని ఉపయోగిస్తుంది | మూలం | ప్రదర్శించే సందర్భం | ప్రాంతం / దేశం యొక్క ఇతర సంస్కృతులతో పోలికలు |
|---|---|---|---|---|---|

**Sample 3 :** పండుగలు

| పండుగ పేరు | మూలం | సమయం | ప్రదేశం | స్వభావం | వేషధారణ | పాల్గొనేవాళ్ళు |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

**Sample 4 :** ఆహారం

| ప్రధాన ఆహారం పేరు | అందులో ఉండే పదార్థాలు | పోషక విలువలు | లభించే / పండించే ప్రదేశం | ఏదైనా పండుగలు / ఋతువులతో సంబంధం | శాఖాహార / మాంసాహార |
|---|---|---|---|---|---|

**బోధనను సంస్కృతికి దగ్గరగా చేయడం కోసం వివిధ నమూనాలు**

## 6. వైవిధ్య బోధనా వ్యూహాలు అనుసరించడం.

విద్యార్థులకు అభ్యసనం పట్ల ఆసక్తిని కొనసాగించడానికి వివిధ రకాల బోధనా వ్యూహాలను అనుసరించినపుడే మీరు కృతకృత్యులు కాగలుగుతారు. ఇట్టి వ్యూహాలు అనుసరించడానికి మీ వద్ద అందుబాటులో గల వనరులను దృష్టిలో ఉంచుకోవాలి.

- వీలయితే అన్ని తరగతులకు అన్ని సబ్జెకులు ద్విభాషా (Bilingual) Audio – Video వ్యవస్థల సహకారం తీసుకోవడం.
- వీలుకానపుడు కనీసం బోధనలో స్థానిక భాషకు అవకాశమున్నచోట వినియోగించడం.

ఒక నెలలో కొన్ని రోజులు AV aids ద్వారా బోధనకు కేటాయించాలి. Radio, TV Channels (T-SAT, Nipuna, Gnyan etc) కేటాయించవలెను. వీలయినంత వరకు విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకుండా Session 15-20 నిమిషాల వ్యవధిలో నిర్వహించవలెను.

- విద్యుత్ ఒడిదుడుకులను అధిగమించడానికి అవసరమైనపుపడు Batteries ఉపయోగించవచ్చు.
- విద్యార్థులు కేవలం రేడియో / టి.వి. పాఠాలను వినడం మాత్రమే కాకుండా మాట్లాడే అవకాశం కూడా కల్పించాలి.
- విద్యార్థుల ధారణను మెరుగుపరచడానికి దృశ్య పరికరాలు (Ex: charts, graphs, slide show presentations మొదలైనవి రావడం)
- భాష మరియు గణితం బోధనలో ప్రత్యేకంగా దృశ్య పరికరాల వినియోగం ద్వారా మరింత సమర్థవతంగా బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహించవచ్చు.

ఈ A V Aids వినియోగం అనునది పూర్తిగా ఆయా పరకరాల లభ్యత, వాడే సౌలభ్యతలపై ఆధారపడి ఉంటుందని గమనించాలి.

## 7. క్రియాశీల అభ్యసన వ్యూహాలు

విద్యార్థుల అభ్యసనం మరింత క్రియాశీలంగా జరగడానికి కొన్ని మార్పులు, చేర్పులతో బోధనావ్యూహాలు రచించుకుని వివిధ పద్ధతుల ద్వారా వ్యక్తిగత, జట్టు, మరియు బృందాల వారిగా అభ్యసనం జరిగేలా వ్యూహాలు రచించుకోవాలి.

1. విద్యార్థిని కేంద్రీకృతంగా ఉంచి తమ తమ అభ్యసన గమనాన్ని అనువుగా వారికి వారే జ్ఞానాన్ని పెంచుకునేటట్లు తగిన తోడ్పాటు అందించాలి.
2. ఒక తరగతి గదిలోని అందరు విద్యార్థులు భాగస్వాములయ్యేలా జాగ్రత్త వహిస్తూ వీలయినంత ఎక్కువ అభ్యసన అవకాశాలను అందించవలెను.
3. బృందంలోని ప్రతి విద్యార్థి తమ తమ సామర్థ్యాల మేరకు జ్ఞాన సముపార్జన పెంపొందించుకునేలా, ప్రశ్నించడం, పరిశోధించడం ద్వారా నూతన విషయాలు తెలుసుకోవడం, ఆటపాటలు, Learning by doing ద్వారా నేర్చుకునేలా ప్రోత్సహించాలి.
4. వివిధ సబ్జెక్టులను బోధించినప్పుడు వేర్వేరు సామర్థ్యాలను సాధించే క్రమంలో అవసరమయిన మార్పులతో బోధనాభ్యస వ్యూహాలను మార్చుకుంటూ ఒకే సమయంలో ఒక తరగతి యొక్క సిలబస్ను మిగతా తరగతులకు అన్వయించుకుంటూ నిర్వహించాలి.

5. బృందం యొక్క కూర్పు మరియు బృంద సభ్యుల పరిపక్వత ప్రకారం సామూహిక అభ్యసన సంస్కృతిని అలవరచడానికి కృత్యాలను ఎన్నుకోవాలి.

6. బోధించవలసిన పాఠ్యాంశం మరియు బోధనా విధానాన్ని అనుసరించి సహకార అభ్యసనం, సమవయస్కుల మధ్య అభ్యసనం, ఉపాధ్యాయుని సహకారంతో అభ్యసనం, స్వీయ అభ్యసనం, సమయానుకూలంగా నిర్వహించేలా, నిర్ణయం తీసుకోవాలి.

7. తరగతి గది వాతావరణం క్రియాత్మకంగాను, సమాచార మార్పిడి జరిగే విధంగానూ, తరగతిగది గ్రథాలయంతోనూ లేదా రీడింగ్ కార్నర్లతోనూ నిండి వుండి విద్యార్థుల అభ్యసనంపై అనుకూల ప్రచారం చూపేలా ఉండాలి.

8. విషయానుసారంగా కృత్యాల నిర్వహణను వార, మాస, వార్షిక ప్రణాళికలను తయారుచేసుకోవాలి. తద్వారా బహుళ తరగతిని విజయవంతమైన అనుభవంగా రూపొందించుకోవాలి.

9. విద్యార్థులు పాఠశాల సమయంలో సమయాన్ని ఎలా వెచ్చిస్తున్నారో ఏ యే కృత్యాలతో ఎక్కువ సమయం ఎలా వృధా అవుతున్నదో అభ్యసనానికి ఎలా సమయం కేటాయించగలుగుతామో, వివిధ సబ్జెక్టులు నిర్దేశించబడిన సమయంలో అభ్యసనానికి ఎలా సమయం కేటాయించగలమో ఒక చెక్ లిస్ట్ తయారుచేసి ఉంచుకోవాలి.

10. అభ్యసనం మరియు మూల్యాంకనానికి ప్రతి విద్యార్థికి సరైన మరియు తగినంత సమయం, స్వేచ్ఛ ఇస్తూ నిరంతరం విద్యార్థులు వారి మైలురాళ్ళను అధిగమించేలా వారికి నిర్దేశించిన సామర్థ్యాలను సాధించేలా కృషిచేయాలి.

**కృత్యం**

స్వీయ స్పందన అనేది విద్యాబోధనను ఏ కరకంగా గుణాత్మకంగా మార్చగలదు? ఇది మీ బోధనలో గమనించారా? ఒకవేళ గమనిస్తే అది మీకు మరియు మీ విద్యార్థులకు ఏవిధంగా సహాయపడింది?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## 8. విద్యార్థుల మధింపు:

బహుళ తరగతిలో వైవిధ్యమైన విద్యార్థులు వారి సామర్థ్యాల దృష్ట్యా వారి అభ్యసన సామర్థ్యాల సాధనను అంచనా వేయడం అంత సులభం కాదు. కాని విద్యార్థి ప్రగతిని అంచనావేయడం బోధనాభ్యసన ప్రక్రియ సరైన దిశలో సాగుతుందో లేదో తెలుసుకోవడమనేది తప్పనిసరి.

నిర్దేశించిన, ఆశించిదగు అభ్యసన సామర్థ్యాలు తరగతి వారీగా, సబ్జెక్టు వారీగా సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యం.

పాఠ్యప్రణాళిక రూపొందించడానికి టి.ఎల్.పి. నిర్వహించడానికి కూడా మూల్యాంకనం క్రింది మూడు విధాలుగా దోహదపడుతుంది.

- మొదటిది, ఒక నూతన పాఠ్యాంశాన్ని బోధించడం ఆరంభించడానికి ముందు, విద్యార్థికి ఉన్నటువంటి పూర్వజ్ఞానాన్ని అంచనావేయవలసి వుంటుంధి. దీనివల్ల ఉపాధ్యాయునికి నూతనంగా ఏయే అంశాలు బోధించాలో అవగతమవుతుంది.
- రెండవది పాఠ్యాంశం బోధించేటపుడు, బోధిస్తున్న అంశాలు విద్యార్థికి ఎంత వరకు అర్థమయ్యాయో తెలుసుకోవలసి ఉంటుంది. తద్వారా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడం ద్వారా వారి పురోభివృద్ధికి దోహపడడవచ్చు.
- మూడవది, పాఠ్యాంశ బోధన పూర్తయిన తరువాత, విద్యాసంవత్సరం మధ్యలో మరియు చివరిలో మూల్యాంకనం నిర్వహించడం ద్వారా విద్యార్థులు పూర్తయిన పాఠ్యాంశాలు ఎంత వరకు అర్థమయ్యాయో తెలుస్తుంది.

ఇందుకై క్రింది సూచనలు అనుసరించవచ్చు.

- ప్రతి పాఠ్యాంశం / యూనిట్ చివరిలో పిల్లల ప్రగతిని అంచనా వేయడం.
- విద్యార్థులు పాఠ్యపుస్తకంలో గల కృత్యాలను, లేదా ఉపాధ్యాయులు సూచించిన కృత్యాలను చేయించడం ద్వారా మదింపు జరుగుతుంది.
- విద్యార్థులు స్వయంగా మూల్యాంకనకై చొరవచూపడం.
- ఉపాధ్యాయుడు రెమిడియల్ టీచింగ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాన్ని తిరిగి స్వయంగా చదవడం.
- విద్యార్థి వ్యక్తిగత అభ్యసన స్థాయితోపాటు వ్యవస్థ పురోగతిని అంచనా వేయడానికి Summative Assessment నిర్వహించడం సమంజసంగా ఉంటుంది.

- కేవలం విద్యార్థుల అభ్యసనం మాత్రమే అంచనా వేయడానికి Formative Assessment సరైనదిగా వుంటుంది.

మూల్యాంకనం అనునది కేవలం విద్యార్థిని వ్యక్తిగతంగా అంచనా వేయడం మాత్రమే కాదు. విద్యార్థుల అభ్యసన ప్రగతిని తెలుసుకోవడానికి మనం కింది పద్ధతులను వినియోగించవలసి ఉంటుంది.

- వ్యక్తిగత మూల్యాంకనం
- బృంద మూల్యాంకనం
- స్వీయ మూల్యాంకనం
- సహచర (జట్టు) మూల్యాంకనం

వ్యక్తిగత మూల్యాంకనమును విద్యార్థుల portfolio నిర్వహించడం ద్వారా నిర్ధేశిత సమయంలో ఎప్పటికప్పుడు విద్యార్థులు పొందిన అభ్యసన అనుభవాలను అందులో పొందుపరచడం ద్వారా నిర్వహించవచ్చు. ఈ పద్ధతి 1 నుండి 3 తరగతుల విద్యార్థులకు అనువుగా ఉంటుంది. నాలుగవ తరగతి ఆపై వాటికి బృంద, స్వీయ, సహచర (జట్టు) మూల్యాంకనం నిర్వహించవచ్చు.

ఉదాహరణకు మీరు/మనం ఏం చేశాం? అని విద్యార్థులను ప్రశ్నించి క్రింది పట్టికను పూరించమని చెప్పవచ్చు. ఇది 4వ తరగతి ఆ పై తరగతులకు అనువుగా ఉంటుంది.

**Box 4.1**
**What did we do?**

| | Yes | Sometimes | Never |
|---|---|---|---|
| మేము ఒకరికొకరు చెప్పింది విన్నామా? | | | |
| మాకున్న ఆలోచనలను వివరించగలిగామా? | | | |
| మా ఆలోచనలను ఇతరులతో పంచుకున్నామా? | | | |
| మనం రాజీ పడ్డామా? | | | |
| మాకు కేటాయించిన పనులు / ఆలోచనలు / గురించి వాదించామా? | | | |
| మేము ఏదైనా ఏకాభిప్రాయానికి వచ్చామా? | | | |
| మేము ఇతరులకు పనిని వివరించగలిగామా? | | | |
| మేము సొంతంగా ప్రణాళికలు / పటాలను రూపొందించామా? | | | |
| చేసిన పనిని ఎలా ప్రదర్శించాలో మేము నిర్ణయించుకున్నామా? | | | |
| మేము సమూహంలో ఎలా సహకరించుకున్నాము? | | | |
| ఏదైనా నిర్దిష్ట విషయం పై అంచనా. | | | |
| మీ గురించి ఏవైనా సాధారణ పరిశీలనలు. | | | |

విద్యార్థుల యొక్క అదనపు సమాచారం కూడా బృంద కృత్యాలను, బృందాన్ని సరిగ్గా అంచనా వేయుటకు తోడ్పడుతుంది. విద్యార్థి ప్రశ్నలకు స్వయంగా స్పందించాడా? విద్యార్థి బృంద నాయకుడు తరగతిలో ప్రదర్శనకు సహకారం అందించబడినాడా! ప్రశ్నలకు ప్రతిస్పందించేటపుడు విద్యార్థి యొక్క Body Language, వ్యక్తీకరణ ఎలా వుంది అనే అంశాలు కూడా ఈ సమాచారాలు విశ్లేషించబడుతుంది.

అదేవిధంగా మూల్యాంకన ప్రతం అవసరమైనపుడు మార్పులు చేర్పులు చేసుకోవడానికి అనువుగా వుండాలి. ఎందుకంటే విద్యార్థులు వారు ఉన్నట్టి బృందాన్ని బట్టి మరియు వారికి కేటాయించబడిన కృత్యం / పనిని బట్టి వేర్వేరుగా ప్రతిస్పందిస్తారు.

**ముగింపు:**

బహుళతరగతి బోధనకు మీ పూర్తిస్థాయి నిబద్ధత, ఏక సమయంలో వేర్వేరు తరగతులకు, వేర్వేరు సామర్థ్యాలు గల పిల్లలకు ఎంతమేరకు స్థానిక వనరులు, పరిసరాలను వినియోగిస్తూ భావనలను పిల్లలకు అర్థమయ్యేలా బోధించగలము అనే సామర్థ్యం చాలా అవసరం. దీనికై సరైన బోధనాభ్యసన పరికరాలను నిరంతరం రూపొందించడం ఒక అలవాటుగా మార్చుకోవడం అత్యంత అవసరం. ఇది ఒక సవాలు. ఈ సవాలు కేవలం తరగతి నిర్వహణకు మాత్రమే పరిమితం కాకుండా ఒక సహజ పద్ధతిలో బోధనాభ్యసన ప్రక్రియను ఎంత సమర్థవంతంగా నిర్వహించగలం అనే దానికి కూడా వర్తిస్తుంది.

విద్యార్థుల యొక్క నాణ్యత చాలా వరకు ఉపాధ్యాయుల నాణ్యతపై ఆధారపడి వుంటుంది. ఎందుకంటే కేవలం ఉపాధ్యాయులు మాత్రమే విద్యార్థుల సమస్యలు విని అర్థంచేసుకొని వారి జీవితంలోని ప్రతి దశలో వారు ఎదగడానికి తోడ్పడగలుగుతారు.